



## జనవరి 18 నుంచి కంటి వెలుగు ప్రారంభం

- కంటి వెలుగు కోసం రూ.200 కోట్లు కేటాయింపు

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 07, డిసెంబర్ 2022 | 16 పేజీలు

# ఏపి29 టిబి 7005 @ 68 టన్నులు

- పరిమితిమించిన లోడ్‌కు అనుమతినిచ్చిందెవరు?
- త్రిబుల్‌లోడ్... త్రిబుల్ ఆదాయం..
- నకిలీవేబిల్లుతో రాజమార్గంలో వ్యాపారం
- పట్టపగలే .. జీరో దందా ...?
- బరితెగించిన ఇసుక వ్యాపారులు
- కాసుల కక్కుర్తితో నీరుగారుతున్న నిబంధనలు
- అక్రమాలు పెరిగే కొద్ది అధికారులకు మరింత ఆదాయం





2 లో..

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి

ధనార్జనే ధ్యేయంగా నకిలీ వేబిల్లులతో అధికారులకు ముడుపులు ముట్టచెబుతున్నామనే ధైర్యంతో మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో పాల్వంచ మండలం ఆర్టీవో చెక్‌పోస్టు మీదుగా అధిక లోడ్‌తో ప్రయాణిస్తున్న లారీని ప్రభాతవార్త పరిశీలించగా నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. భద్రాచలం మీదుగా కొత్తగూడెం వరకు ప్రయాణించే జాతీయ రహదారిపై ఏపీ29టీబీ7005 అను 12 చక్రాల లారీ సుమారు 55 టన్నులపైబడి ఇసుక లోడ్‌తో భారంగా ప్రయాణిస్తున్న లారీని గమనించడం జరిగింది. అట్టి లారీకి సంబంధించిన వివరాలలోకి వెళితే .. వికారాబాద్‌కు చెందినది గాను, నిబంధనల ప్రకారం లారీ లోడ్ కెపాసిటి 24 టన్నులు, లారీ బరువు 13 టన్నులు మొత్తంగా 37 టన్నులకు లోబడి ప్రయాణం చేయాల్సి ఉంది.కానీ ఈ లారీ సుమారు 68 టన్నుల



2 లో..

- ఆందోళనలో మామిడి రైతులు
- ఫలసాగర్ పథకాన్ని పునరుద్ధరించా లంటున్న రైతులు

# పూతకు నోచని.. మామిడి

**వ్యవసాయ విభాగం ఖమ్మం, ప్రభాతవార్త :** ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకంతో మామిడి తోటల రైతులు నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండ్ల తోటలు సాగు చేయగా పలు రకాల కారణాలతో దిగుబడి తగ్గి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నిరంతరం శ్రమించి మామిడి తోటలు సాగు చేస్తే తీరా కోసే సమయానికి ఈదురు గాలులు రావడం, మామిడి కాయలు నేలరాలడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. ఈ క్రమంలో రైతులు మామిడి తోటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. పండ్ల తోటల సాగు లాభసాటిగా లేకపోవడంతో లబోదిబోమంటున్నారు.

నవంబర్, డిసెంబర్ మాసాల్లో మామిడి చెట్లకు పూత రావాల్సి ఉండగా ఇంత వరకు పూత రాలేదు. అదునులో పూత వస్తే మామిడి దిగుబడి ఆశాజనకంగా ఉండి ఆశించిన ధర పలుకుతుంది. లేని పక్షంలో ధర తగ్గి నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. నవంబర్, డిసెంబర్ మాసాల్లో మామిడి చెట్లకు పూత పూస్తే



16లో...

## నైపుణ్యంతోనే నిలదొక్కుకుంటాం...!

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



16లో...

## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

- 500 మంది విద్యార్థినుల హాస్టల్‌కు డ్రైనేజ్కడ
- ఫైర్‌సేఫ్టీ జాగ్రత్తలు అవసరం లేదా
- ఎప్పుడో చేతులెత్తేసిన యంత్రాంగం
- బిఎస్‌ఆర్ కాలనీకి దేవుడే దిక్కు



# గలీజ్ గ్రామ పంచాయతి

## పేరాయగూడెం లో “అస్వచ్ఛభారత్”

అశ్వారావుపేట-ప్రభాతవార్త

దేశాన్నంతా శుభ్రంగా ఉంచేందుకు కేంద్రం ఓపక్క స్వచ్ఛభారత్ నినాదంతో, పల్లెనుంచి పట్టణాల దాకా, సకల మౌలిక సదుపాయాలు సమకూరుస్తుంటే.., అశ్వారావుపేటలో భాగంగా ఉన్న పేరాయగూడెం గ్రామ పంచాయతీని మాత్రం మురుగునీరు ముంచేస్తున్నది. సాధారణంగా ఇలాంటి సమస్యలు దాదాపు అన్నిచోట్లా ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం చాలా ఘోరం. నాగరిక సమాజం పారిశుధ్యంమీద ఈరోజున చాలా శ్రద్ధపెడుతున్నది. వ్యక్తిగత పరిశుభ్రత మొదలుకుని, కాలనీల్లో సయితం డ్రైనేజ్ వ్యవస్థపట్ల దృష్టిసారిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు

2లో...

# ఏపీ29 టిబి 7005 @ 68 టన్నులు

(మొదటి పేజీ తరువాయి..)

పైబడి బరువుతో ప్రయాణిస్తున్నది. లారీ ఇంజన్ కెపాసిటి బరువును లాగలేక ఆగుతూ .. ఆగుతూ .. ప్రయాణిస్తున్నది. కెపాసిటికి మించి రెట్టింపు లోడ్‌తో ప్రయాణిస్తున్న లారీను తనిఖీ చేసి నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయాల్సిన రోడ్డు రవాణా శాఖ అదికారులు కానీ, రక్షణ శాఖ కానీ, మైనింగ్ శాఖ కానీ చూసి చూడనట్లు విడిచిపెట్టడం దేనికి సంకేతం అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇంతటి ఓవర్‌లోడ్‌ల వలన ప్రమాదాలు అధికమవ్వడమే కాక కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారులు ధ్వంసం అవుతున్నాయని, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**పట్టపగలే .. జీరో దందా ...?**

మంగళవారం అధిక లోడ్‌తో ప్రయాణిస్తున్న ఇసుక లారీపై ప్రభాతవార్త సేకరించిన వివరాలలోకి వెళితే ... గత కొద్ది రోజులుగా మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిసింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో అనంతారం అనే ఒకేఒక ర్యాంపును నిర్వహిస్తున్నారు. కానీ మంగళవారం రోజున ఏ ఒక్క ఇసుక ర్యాంపు నందు టిఎస్‌డీఎంసీ ఆద్వర్యంలో ఇసుక లారీలు లోడైనట్లు రికార్డులలో నమోదు కాలేదు. ఈ యొక్క లారీ వివరాలను టిఎస్‌డీఎంసీ పోర్టల్‌లో పరిశీలించగా ఈ లారీపై సెప్టెంబర్ 2వ తారీఖు 2021వ సంవత్సరంలో టిఎస్‌డిఎంసీ నుండి ఇసుక లోడ్ చేసుకొనుటకు అనుమతులు పొంది ఉన్నది. తరువాత కాలంలో ఎప్పుడు ఈ ఏపీ29టీబీ7005 అనే నెంబర్ గల లారీ ఇసుక తరలించుటకు ఎటువంటి అనుమతులు పొంది ఉండలేదు. గతంలో పొందిన రశీదుల స్థానంలో సమయం మార్చి నకిలీ వేబిల్లు తయారు చేసి యద్దేశ్చగా జీరో దందా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జీరో దందాపై ఉక్కుపాదం మోపి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా జిల్లా మైనింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లు తమకేమి పట్టనట్లు, వారికి చెందాల్సిన వాటాలు వారికి చెందితే చాలు అన్నట్లు ప్రవర్తించడంపై ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా ద్వారా లక్షల రూపాయలు సంపాదనకు అలవాటు పడ్డ ఇసుక మాఫియా చివరికి ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే పత్రాలను సైతం ఫోర్జరీలు చేస్తూ అధికారులకు ముడుపులు ముట్టచెపుతూ పట్టపగలు యద్దేశ్చగా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్నారు.

**-అక్రమాలు పెరిగే కొద్ది అధికారులకు మరింత ఆదాయం ...**

ఏజెన్సీ ప్రాంతంలో పెసా చట్టం ప్రకారం గిరిజన సొసైటీల ద్వారా నిర్వహించాల్సిన ఇసుక ర్యాంపులు పూర్తి నిబందనలకు విరుద్దంగా ప్రైవేటు వ్యక్తుల కన్నుసన్నల్లో పూర్తిగా అక్రమ వ్యాపార దృక్పథంలో నిర్వహిస్తున్నారు. ఇట్టి నిర్వహణకు అన్ని శాఖలకు సంబంధించిన అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమార్కులు రాజమార్గంలో చెలరేగిపోతున్నారు. ముఖ్యంగా మైనింగ్ శాఖ నిబంధనలను గాలికి వదిలేసి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నకిలీ వేబిల్లులతో రాజమార్గంలో అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న కళ్ళుండి చూడలేని కబోధిల వలే మైనింగ్ అధికారులు మాఫియాకు అండగా నిలుస్తుందని, దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. అక్రమ ఇసుక వ్యాపారం ఎంత జోరుగ జరిగితే వీటికి సంబంధించిన అధికారులకు అంతభారీ స్థాయిలో ముడుపులు ముడుతున్నాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ అక్రమ రవాణా భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనింగ్ అధికారి జైసింగ్‌ను ప్రభాతవార్త వివరణ కొరకు చరవాణి ద్వారా ప్రయత్నించగా స్పందించకపోవడం గమనార్హం.

# పూతకు నోచని మామిడి

(మొదటి పేజీ తరువాయి..)

సకాలంలో మామిడి దిగుబడి వస్తుంది. టన్ను మామిడి ధర రూ. 70 వేల వరకు పలుకుతుంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మామిడి చెట్లకు పూత పూస్తే టన్ను మామిడి కాయల ధర రూ. 20 వేల నుండి 30 వేల వరకు పడిపోతుందని దీంతో అప్పులపాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. పరిస్థితులన్నీ అనుకూలిస్తే మామిడి పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడి రైతులు నష్టాల ఊబిలోకి నెట్టివేయబడుతున్నారు. తిరిగి కోలుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ఎకరానికి రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టి మామిడి తోటలు సాగు చేస్తే పలు సందర్భాల్లో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోతుంది. మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో మామాడి తోటల రైతులు మధ్య దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో తక్కువ ధరలకు మామిడి కాయలను అమ్మి దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించాలని పండ్ల తోటల రైతులు చేస్తున్న విన్నపాలు ఆందోళనలకు ఎవరూ స్పందించని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో వాతావరణాన్ని, ఉష్ణోగ్రతలను కొలిచేందుకు మీటర్లను ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపం కారణంగా సదరు మీటర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో నష్టం వాటిల్లుతుందని, మామిడి తోటల రైతులు అంటున్నారు. ఈ మీటర్లు పనిచేస్తే ఉష్ణోగ్రతలు, తేమ శాతం, వాతావరణాన్ని కొలిచే అవకాశం ఉంటుంది. ఫలితంగా రైతులకు పరిహారం అందుతుంది. మీటర్లు పనిచేయకపోవడంతో పరిహారం కూడా అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలసాగర్ పథకాన్ని కూడా రద్దు చేయడం పండ్ల తోటల రైతులకు తీరని శాపంగా పరిణమించింది. ఈ పథకాన్ని కొనసాగిస్తే సబ్సిడీపై రైతులకు మొక్కలు, ఎరువులు పొ ందే అవకాశం ఉంటుంది. పథకాన్ని రద్దు చేయడంతో రైతులు పండ్ల తోటల సాగుకు ఆసక్తి చూపడం లేదు. పథకాన్ని పునరుద్దరించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ స్పందన కొరవడింది. ఈ క్రమంలో మామిడి తోటలను నరికివేసి ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులు దృష్టిసారించారు. ఒక్కొక్క మామిడి చెట్టుకు రూ. 40 చొప్పున భీమా కింద చెల్లించారు. సదరు భీమా కింద రావాల్సిన పైకం కూడా అందని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన మీటర్లు సరిగా పనిచేస్తే జరిగిన నష్టాన్ని అంచనా వేసే అవకాశం ఉంటుందని తద్వారా భీమా సౌకర్యం కింద పరిహారం పొందవచ్చని రైతులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇంత వరకు మామిడి చెట్లకు పూత పూయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



# జనవరి 18 నుంచి కంటివెలుగు ప్రారంభం

## - కంటి వెలుగు కోసం రూ.200 కోట్లు కేటాయింపు

## - వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు

**కొత్తగూడెం, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**

కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు రూ. 200 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖా మంత్రి హరీస్‌రావు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వైద్యశాఖ కార్యదర్శి సయ్యద్ ఆలీ ముర్తుజా రిజ్వి, వైద్యశాఖ కమిషనర్ శ్వేతా మహంతి, వైద్యశాఖ సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావులతో కలిసి మంత్రి మాట్లాడుతూ... ప్రతీ గ్రామం, వార్డుల వారీగా కంటి పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వంద పని దినాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని, ప్రతీ మండలంలో కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, మంత్రుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళికా బద్దంగా కంటి వెలుగు కార్ర్యక్రమం నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. రెండో విడత కార్యక్రమం 2023 జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమర్ధవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న జనాభాకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు మొత్తం 48 బృందాలను ఏర్పాటు చేస్తామని, జిల్లాలో ఆప్తాలజిస్టుల నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులను సమన్వయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో దయానందస్వామి, డీపీవో రమాకాంత్, మున్సిపల్ కమిషనర్లు రఘు, శ్రీకాంత్, అంకుషావలి, డాక్టర్ చేతన్, డాక్టర్ సుజాత, డాక్టర్ పర్షియా నాయక్‌లు పాల్గొన్నారు.

# గలీజ్ గ్రామ పంచాయతి

(మొదటి పేజీ తరువాయి..)

చర్చించబోతున్న మురుగునీటి అవస్థల నేపథ్యం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దాదాపు 500 మంది విద్యార్థినులుండే హాస్టల్ నుంచి పెద్దమొత్తంలో వెలువడే మురుగు కి కనీస పారుదల సౌకర్యం లేకపోవడంతో, అదంతా ఒకేచోటకు చేరుకుని పెద్ద చెరువుమాదిరి తయారయింది. దీంతో పరిసరాల్లో నివసించే ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. దుర్వాసనతో కాలనీకాలనీ అంతా ముక్కులు మూసుకుని బతుకు తున్నది. దోమలు, పందులు, వీటిగురించి చెప్పేపనే లేదు. నానా ఛండాలం చేస్తున్నాయి. ఏళ్ళతరబడి ఈ సమస్యకు పరిష్కారం దొరకడంలేదు. దొరుకుతుందనే ఆశకూడా స్థానికులకు లేదు. ఇదో విచిత్రమైన సమస్య. దేవుడేదిగొచ్చినా బహుశా న్యాయం చేయలేడేమో. నానాటికీ "ఈమురుగు" మొత్తం కాలనీని ముంచేస్తుందా అన్నట్లుగా మితిమీరుతున్నది. పంచాయతీ వారు మాత్రం ఏమీచేయలేక దిక్కులు చూస్తున్నారు. ఏటా వేలాది రూపాయల ఇంటి పన్నుల చెల్లిస్తున్న ప్రజలు మాత్రం బాధితులుగా మిగిలిపోతున్నారు. ఏ స్థాయి అధికారి కూడా దీన్ని పరిష్కరించలేకపోతున్నారు. ఈనేపథ్యమేమిటో చర్చిద్దాం.

**గురుకుల హాస్టలే సమస్యకు మూలం :**

పంచాయతీ పరిధిలోని బండి సుబ్రహ్మణ్యనగర్ (పూర్వపు గాదెరాజు నారాయణరాజు ఇంటికి దక్షిణ దిక్కున) లో ఇదివరలో స్థానిక ఓ వ్యాపారి ఒకరు మూడంతస్థుల భవనాన్ని నిర్మించారు. దీనికి కనీస అనుమతులే లేవంటూ, ఆమధ్యన సదరు భవన యజమానికి, గ్రామ పంచాయతీకి మధ్యన పెద్దయుద్ధమే జరిగింది. నాకు అన్నీ ఉన్నాయని వ్యాపారి, ఉంటే చూపాలని అధికారులు పరస్పరం చాలాకాలం వాదులాడుకున్నారు. ఈ వాదోపవాదాల నేపథ్యంలో ఇంతకీ అనుమతి ఉందోలేదో తెలుసు కునేందుకు ప్రభాతవార్త పాలకమండలిలోని ఓ ప్రముఖుడిని అడిగితే..,"ఈ నిర్మాణం అక్రమమని" తేల్చిపారేశారు. సరే ఇందులో నిజాలేమిటో కాగితాలు చూస్తే తప్ప తెలియదు. ఇదిలా సాగుతుండగా, ఈ బహుళ అంతస్థుల భవనాన్ని ఆ యజమాని "బిసి-గురుకుల బాలికల హాస్టల్‌కి" అద్దెకిచ్చారు. ఇది జరిగి కూడా చాలాకాలమైంది. ఆ సందర్భంలోనూ ఘర్షణ మొదలైంది. కనీస భద్రతా అనుమతులు లేకుండా బాలికల హాస్టల్‌కి దీన్ని ఎంపిక చేస్తారనీ గొడవ జరిగింది. అయినా ఎవ్వడూ పట్టించుకోలేదు. ప్రస్తుతం ఇందులో 500మందికి పైగా బాలికలు నివాసముంటున్నారు. దీంతో వీరు నిత్యం వినియోగించే మురుగునీరంతా, ఈభవనానికి చుట్టూ ఉన్న ఇళ్ళమధ్యకు చేరుకుని ఆ ప్రాంతమంతా గలీజ్‌గా తయారైంది. ఇంత పెద్దభవనం చిన్న సందులో ఉంటుంది. ఇందులోనే ఇన్నివందలమంది విద్యార్థినుల కు వసతి ఏర్పాటు చేశారు. ఇక్కడ కనీస డ్రైనేజ్ సదుపాయం లేక కాలనీ మురికికూపంలో చిక్కుకున్నట్లే అనిపిస్తుంది. ఈసమస్యకు పరిష్కారం దొరకదుకాక దొరకదు. అసలు భవన నిర్మాణానికి అనుమతే లేనప్పుడు, ఈ మురికి నీటిని తొలగించేందుకు మాకేం బాధ్యత ఉన్నదంటూ..,గ్రామ పంచాయతీ వారూ..,తాను భవనానికి కేవలం అద్దెకు మాత్రమే ఇచ్చానని, డ్రెయిన్ సమస్యలను తానెక్కడ తీర్చగలనని, ఆ భవన యజమాని..,చెబుతున్నారు. మరి ఇక్కడ నివసించే పౌరులు మాత్రమే దురదృష్టవంతులన్నట్లుగా ఉంది ఈ వ్యవహారం. మూడేళ్ళకు పైగా ఇదే తంతు. పట్టించుకుని సమస్యను పరిష్కరించే మార్గం మాత్రం కనిపించడంలేదు. ఇంక హాస్టల్‌లోపల శానిటేషన్ ఎలా ఉందో, ఇంతమంది వినియోగించే సెప్టిక్‌ట్యాంకుల పరిస్థితి ఏమిటో చూస్తేతప్ప తెలియదు.

**పిల్లలకు భద్రతా సౌకర్యాలెక్కడ ?**

ఇన్నివందలమంది నివసించే ఈ బహుళ అంతస్థుల భవనానికి కేవలం ఒక్క స్టెయిర్‌కేస్ (మెట్లు) ఉండటం గమనార్హం. నిజానికి "సెక్షన్21ఆఫ్ ఎపి (ప్రస్తుతం తెలంగాణా) ఫైర్‌సర్వీస్ ఏక్ట్-1999..,రూల్-26ఆఫ్ తెలంగాణా ఫైర్అండ్ఎమర్జన్సీ ఆపరేషన్ లెవీఆఫ్ ఫీ రూల్స్ 2006" ప్రకారం ఇంతమంది ఒకేచోట ఉంటున్న సందర్భాల్లో 1.70 మీటర్ల వెడల్పుగల మెట్ల మార్గాలు (స్టెయిర్ కేసెస్) రెండు ఉండాలి. ఇక్కడ ఒక్కటి మాత్రమే ఉన్నది. ఫైర్‌ఎక్స్టింగర్స్, హోస్‌రీల్స్, ఆటోమేటిక్ స్ప్రిక్లర్స్ సిస్టమ్, అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంకు, 2280ఎల్‌పిఎం ఎలక్ట్రిక్-డీజిల్ పంప్స్, ఇలా మరో రెండు రకాల ఫైర్‌సేఫ్టీ సదుపాయాలను ఈ భవనంలో ఉంచితీరాలి. ఫైర్‌డ్రిల్స్ నిర్వహించాలి, అగ్నిప్ర పమాదాల సమయంలో ఎలా తపి ్పంచుకో వాలనేదానిపై శిక్షణ ఇచ్చే సిబ్బందిని కూడా అందుబాటు లో ఉంచాలి. ఇలా చాలా నియమనిబంధనలున్నాయి. అసలైతే స్థానిక ఫైర్‌ఆఫీసర్ దీన్ని సందర్శించి నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. అసలివేమీ లేవిక్కడ. అంతా ఇష్టారాజ్యం. ఏదయినా అవాంఛనీయ ప్రమాదాలు సంభవిస్తే, అన్ని అంతస్థులనుంచి అన్ని వందలమంది బాలికలు కిందకి ఏవిధంగా సురక్షితంగా దిగుతారో..,కనీసం హాస్టల్ నిర్వాహకులకు కనిపించడంలేదా ? ఏమయినా అంటే, మీరిలా వార్తలు రాస్తే ఇక్కడినుంచి "గురుకుల హాస్టల్" తరలివెళ్ళి పోతుందంటూ స్థానిక ప్రజాప్రతినిధులు ఆందోళన పడుతుంటారు. వీరు పడాల్సింది ఇందోళన కాదు. సొంత భవన నిర్మాణానికి ప్రణాళికలు వేసుకోవాలి. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. లేకపోతే రేపొద్దున ఏదైనా విపత్తు ఎదురైతే చేతులుకాలాక ఆకులు పట్టుకోవడమే అవుతుంది.

# అంబేడ్కర్ ఆశయాల సాధనకు అడుగులు వేద్దాం

<u>ఇల్లెందు టౌన్ /అర్బన్,ప్రభాతవార్త:</u>
దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం..సమాన హక్కులు ఉండాలన్న అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ



అడుగులు వేయాలని వివిధ పార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు అన్నారు. మంగళవారం అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియేల్, పులి సైదులు తదితర నాయకులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్దగల అంబేడ్కర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు అబ్దుల్ నభి, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్ తదిర నాయకులు పూల మాలలు వేసి అంబేడ్కర్



గొప్పతనాన్ని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల శ్యాం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువ వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతే లక్ష్యంగా అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండేలా దళితులందరూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. మాదిగ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, నాయకులు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ వద్దగల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా బిసి నేత ఆవునూరి గణేశ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారుమాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధనకు అన్ని సామాజిక వర్గాల వారు పాటుపడాలన్నారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జానీ పాష, ప్రిన్సిపల్ పద్మ అంబేడ్కర్



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దేశంలో చిన్న రాష్ట్రాలకు అవకాశం లభించిందని ఫలితంగా తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఆవిర్భవించి సుపరిపాలన దిశగా కొసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# కొండబాల కోటేశ్వరరావును పరామర్శించిన నాయకులు

<u>వైరా,డిశెంబర్06,ప్రభాతవార్త:</u>
కొండకొడిమ గ్రామంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా మంగళవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ వారి స్వగ్రామమైన కొండకొడిమ గ్రామానికి వెళ్లి పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొండబాల కోటేశ్వరరావును కలిసి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, లయన్స్‌క్లబ్ మాజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని



లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, పసుపులేటి మోహన్‌రావు, మచ్చా బుజ్జి, మచ్చా నర్సింహారావు, వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, వైరా పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్ పాల్గొన్నారు.

**మదన్‌లాల్ నివాళి**

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు



సతీమణి కొండబాల రాజేశ్వరమ్మ మరణించిన వార్త తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ కొండకొడిమ గ్రామం వెళ్లి కొండబాల రాజేశ్వరమ్మ భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కొండబాల కోటేశ్వరరావును మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ దొంతెబోయిన శ్రీనివాస్‌రావు, వెంకటనారాయణ, మేదరమెట్ల శ్రీనివాస్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేడూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికమే గీటురాయిగా సంక్షేమ పథకాలు

## సీఎం రిలిఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే సండ్ర

<u>సత్తుపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త</u>
పేదరికంతో అలమటిస్తున్న ప్రజలను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వం వారి కోసం పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరు మండలంలో పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల క్రింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే సండ్ర మంగళవారం అందజేశారు. మండలంలో పై పథకాలకు మంజూరైన చెక్కులను భీమవరం, లింగపాలెం తదితర గ్రామాలలో ఎమ్మెల్యే సండ్ర ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి



ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేసిన దాఖలాలు లేవని ప్రజల కోసం పనిచేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ప్రజలు ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే సండ్రకు ఎదురేగి పూల జల్లులతో స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని లింగపాలెం గ్రామంలో ఉడతనేని నాగేశ్వరరావు, వి. రామయ్య, ఉడతనేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వై. సత్యనారాయణలు ఇటీవల మోకాళ్ళకు ఆపరేషన్లు చేయించుకోగా వారి



ఇళ్ళకెళ్ళి వారిని ఎమ్మెల్యే సండ్ర పరామర్శించారు. సత్తుపల్లి, వేంసూరు గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

### అయ్యప్ప మాలధారులకు అన్నదానం

కామేపల్లి: కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో 33వ,రోజు హరిచంద్రపురం తండాకు చెందిన జర్పల రాందాస్ వారి ధర్మపత్ని బుజ్జి, వారి కుటుంబ సభ్యులు మంగళవారం అయ్యప్ప భక్త మండలి పీఠంలో పడిపూజ నిర్వహించి అన్నదానం చేశారు. గురుస్వాములు తంగిల్లపల్లి తిరుపతయ్య, భాగం రామారావు, కన్నమాల వెంకటేశ్వర్లు, కామ వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, దుపంటి ఉపేందర్, తాత నరేష్, గొబ్బం మురళి, రాజేష్, రవి, నవీన్, పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ద్విచక్రవాహనం చెట్టుకు ఢీ
### ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం





<u>దమ్మపేట రూరల్ ,డిశంబర్ 6 ప్రభాతవార్త :</u>
మండలంలోని దిబ్బగూడెం.బాలరాజుగూడెం సమీపంలో సోమవారం రాత్రి 10గంటల సమయంలో బాలరాజుగూడెం కు చెందిన యువకులు ద్విచక్రవాహనంపై గండుగులపల్లి నుండి పట్వారిగూడెం వైపు వస్తుండగా చెక్‌పోస్ట్ సమీపంలో ఉన్న టేకు చెట్టుకు అతివేగంగా ఢీ కొట్టారు. ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొక యువకుని పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. బంధువులు తెలిపినవివరాల ప్రకారం పాయం గణేష్ (20),కొమరం హరి(21) అను ఇద్దరు యువకులు సత్తుపల్లి వెళ్ళి వస్తుండగా రాత్రతి సమయంలో గండి దగ్గర గల చెట్టుకు ఢీకొట్టారు. కాగా గణేష్ (20) మృతి చెందాడు. హరికి తీవ్రగాయాలు కావడంతో స్థానికుల సహాయంతో వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

### అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన మదన్‌లాల్



<u>వైరా,డిశెంబర్06,ప్రభాతవార్త:</u>
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ మంగళవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మదన్‌లాల్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ ఫలితమే ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటున్నామరని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలును ప్రతిఒక్కరూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగ ఫలితమే అభివృద్ధి ఫలాలు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఎంతో శ్రమించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి, గొల్లపూడి హరినాథ్‌బాబు, సొసైటీ డైరెక్టర్లు దొంతెబోయిన వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొల్లి నాగేశ్వరరావు, కొల్లి శ్రీనివాస్‌రావు,నల్లమోతు లక్ష్మీనారాయణ, నల్లగొండ నాని, యంగ్రాతి గోపాలరావు, మదుపల్లి క్రిష్ణ,వల్లెపురాము, విలాసాగరం నరేష్, కొమ్ము సైదులు పాల్గొన్నారు.

### రాయితీపై దివ్యాంగులకు బస్సు పాసులు పంపిణీ



<u>కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:</u>
కామేపల్లి సెర్ప్ (వెలుగు) కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులకు రాయితీతో కూడిన బస్సు పాసులను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రాందాసు నాయక్, ఎపీఎం కట్ట సురేంద్రబాబు, ఆర్టీసీ ఖమ్మం డిపో సిబ్బంది ఎం.రవీంద్రనాథ్, ఐ.రాజీవ్, వై.భుజంగర్, సెర్ప్ సిబ్బంది దివ్యాగులు మార్కపుడి రాంబాబు, భైరోజు శ్రీనివాసచారి, నాగుబండి హన్మంతరావు, కేశగాని ప్రసాద్, పెరుగు సైదులు, రాము, బిక్షమయ్య, అనిల్, లక్ష్మీ, సరిత తదితరులు పాల్గొన్నారు.




## కరాటేలో ప్రతిభ కనపర్చిన విద్యార్ధులను అభినందించిన సీ.ఐ నాగరాజురెడ్డి

భద్రాచలం, ప్రభాతవార్త ::

ఇటీవల ఆదివారం ఖమ్మంలో హీరో సుమన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి కరాటే పోటీలలో భద్రాచలం పట్టణానికి చెందిన మైనార్టీ పాఠశాల, కళాశాల నుండి ఆరుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి హీరో సుమన్ చేతులమీదుగా గ్రీన్, బ్లూ, బ్లాక్‌బెల్ట్‌లను అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం సీ.ఐ నాగరాజు విద్యార్ధులకు అభినందించడానికి మైనార్టీ కళాశాల వద్దకు విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు మంచి శారీరక ధారుడ్యాన్ని పొందాలంటే కరాటేతో పాటు అన్ని ఆటలలో ప్రతిభ కనపరిచి శారీరక,



మానసిక అభివృద్ధి సాధించడం వల్ల రాబోయే పోటీ పరీక్షలలో ఉన్నత ఉద్యోగాలు సాధించడానికి ఇవి ఎంతో దోహదపడతాయని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌లాల్ హట్కర్ మాట్లాడుతూ .. వివిధ బెల్టులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ కరాటే అనేది స్వీయ రక్షణకు ఉపయోగించి కానీ ఇతరులపై బలప్రదర్శన కోసం ఉపయోగించరాదని సూచించారు. విద్యార్థులు ఆటలతో పాటు విద్యపై కూడా శ్రద్ధపెట్టి మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. కరాటే పోటీలలో అక్మల్, మున్నాబాబా, నఫ్రీద్, జానిమియ, గ్రీన్‌బెల్ట్ సాధించగా, హయత్ బ్లూ బెల్న, సూర్య తేజ బ్లాక్ బెల్ట్ సాధించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి కరాటే మాస్టర్ ముత్తుతేజ మాస్టర్‌ను ప్రిన్సిపల్, సీ.ఐ నాగరాజురెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 9న చర్లలో ఉచిత మెగా వైద్యశిభిరం

చర్ల, ప్రభాతవార్త :

చర్లలోని ఉన్నత పాఠశాల నందు ఈ నెల 9వ తేదీన ఐటిడిఏ భద్రాచలం సహకారంతో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులచే ఉచిత ప్రత్యేక వైద్యశిభిరం నిర్వహించబడుతుందని చర్ల వైద్యాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వైద్యశిభిరం శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 3 గంటల వరకు నిర్వహించబడుతుందని, వైద్యశిభిరం నందు కొత్తగూడెం వైద్యకళాశాల నుండి ఎంతో అనుభవం కలిగిన స్త్రీల వైద్యనిపుణులు, పిల్లల వైద్యనిపుణులు, కంటి వైద్యనిపుణులు, చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు, చర్మవ్యాధి నిపుణులు, కీళ్ళు, ఎముకల వైద్యనిపుణులు పాల్గొంటారని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయబడునని తెలియజేశారు. ఈ వైద్యశిభిరమునకు వచ్చిన వారందరిని పరీక్షించి, అవసరాన్ని బట్టి ఉచితంగా మందులు ఇవ్వబడునని, కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.

## శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యుఎస్ఏకు చెందిన బోరా పార్థసారథి, నవ్య దంపతులు వారి పిల్లలు నక్షత్ర, నిధి, రిటైర్డ్ హెచ్ఎం గోర్సా మురళీకృష్ణ, స్వర్ణలత, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు అదిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయంలో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి నివారణ సందర్భంగా ఇంటింటా సర్వే ప్రారంభం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

జాతీయ కుష్టు వ్యాధి నివారణ సందర్భంగా డిశంబర్ 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఇంటింట సర్వే నిర్వహించామని భద్రాచలం వైద్యాధికారి డా.చైతన్య తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఆశా కార్యకర్తలు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఇంటింటా గృహ సందర్శనను నిర్వహిస్తారని అన్నారు. శరీరంపై స్పర్శ లేని, చెమట రాని, వెంట్రుకలు మొలవని, గోధుమ రంగు మచ్చని ఉన్నట్లయితే వారిని గుర్తించి వైద్యాధికారులకు తెలియజేయాల్సిందిగా సూచించారు.



## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

చర్ల ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ సృష్టకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ.. నేడు బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిన వారు దేశప్రజల అభ్యున్నతి కోసం రాజ్యాంగను రచించి బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషిచేశారని, అదేవిధంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ సమాజంలో ఇంకా వెనకపడిన్న దళిత సహోదరలు అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం దళితబంధు వంటి పథకం పెట్టి వారి కుటుంబాలలో వెలుగులు నింపుతుందని, దేశంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ నగరంలో అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అలం ఈశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు తోటమల్ల వరప్రసాద్, పాగా రాంప్రసాద్, మహిళ విభాగం అధ్యక్షురాలు పోలూరి సుజాత, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, రైతుబంధు సమితి చర్ల క్లస్టర్ ఇంచార్జ్ తోటపల్లి మాధవరావు, జిల్లా నాయకులు బండి వేణు, యూత్ అధ్యక్షులు కాకి అనిల్, మహిళ నాయకురాలు పాసికంటి శ్రీదేవి, తిప్పాపురం సర్పంచ్ కన్నారవు, సీనియర్ నాయకులు గోరెంట్ల వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు కవ్వాల రాంబాబు, కట్టం కన్నారావు, సిద్ది రాజశేఖర్, తోటమల్ల శివాజీ, మేడబత్తిని గోవర్ధన్, మైపా ఈశ్వర్‌రావు, ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బి.బ్లాక్ ఆధ్వర్యంలో బి.ఆర్.అంబేద్కర్‌కు ఘననివాళి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో డాక్టరన బిఆర్.అంబేద్కర్ వర్దంతి సందర్భంగా ఆయనకు నివాలి అర్పించారు. ఈ సందర్భంగా బర్ల నాగమణి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఆశజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, అందరూ చదవాలని, భారతీయులంతా స్వేచ్ఛ సమత బంధు భావంతో మెలగాలని రాజ్యాంగాన్ని రచించారు. అంటరానితనానికి ఎక్కువ పెట్టిన ఆయుధం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే బూర్గంపహాడ్ సెంటర్‌లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు, బూర్గంపహాడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాసికంటి నాగమురళి, లక్ష్మణ్, కువ్వారపు వెంకటేష్, పోలుగొండ ప్రభాకర్, సత్యనారాయణ, సీతా, లక్ష్మీ, రమణ, గిరిజ పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**-ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ భూమి ఎంతో ముఖ్యం**

**-దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూమిని కాపాడేబాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ భూమి ఎంతో ముఖ్యమని దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, అట్టి అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన ప్రభుత్వ స్థలం ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



ప్రభుత్వ భూములను కాపాడి ప్రభుత్వం అందించే అభివృద్ధి పథకాలు, పనులు అమలు చేయడమే అధికారుల విధి అని ఆయన తెలిపారు. అలాగే దబ్బనూతుల కొత్తూరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 36/4లో సుమారు 50 ఎకరాల భూమి దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయానికి చెందిందని, జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు ఇటీవల సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించామని, అటువంటి భూముల్లో ఎవరైనా ఆక్రమణలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇటీవల క్రీడాప్రాంగణాలు, ప్రకృతి వనాలు, తదితర పథకాలకు సంబంధించి మండలంలోని ప్రభుత్వ భూములను వివిధ గ్రామ పంచాయ తీలలో కేటాయించామని, అట్టి భూముల్లో గిరిజనులు, గిరిజనేతరులు ఎవరైనా ఆక్రమిస్తే స్థలాన్ని ఖాళీ చేయించి తొలగిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వానికి సంబంధించిన స్థలంలో వారి వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఇటీవల రామచంద్రునిపేట రెవెన్యూ గ్రామంలో క్రీడాస్థలానికి కల్లూరి రాము అనే వ్యక్తి తన సొంత భూమి సర్వే నెంబర్ 23లో 13 కుంటలు క్రీడా స్థలానికి ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. మండలంలోని ప్రజలు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించకుండా అధికారులకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# దళితబంధు యూనిట్లతో ఆర్థికంగా ఎదగాలి: జిల్లా కలెక్టర్

*చింతకాని, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

దళిత బంధువులతో దళితులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చింతకాని మండలం





రామకృష్ణాపురం, అనంతసాగర్ గ్రామాల్లో పర్యటించి గ్రౌండింగ్ అయిన దళితబంధు యూనిట్ల నిర్వహనను క్షేత్రస్దాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితబందు పథకంతో నెలకొల్పిన యూనిట్లను మంచిగా నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లబ్దిదారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో గ్రౌండింగ్ అయిన జిరాక్స్, డీటీపీ సెంటర్, కాంక్రీట్ లిఫ్టర్, జేసీబీ, గొర్రెలు, టెంట్‌హౌస్, గూడ్స్ ట్రాలీ, డీజే, ఎలక్ట్రికల్ షాప్, కార్లు మొదలగు యూనిట్లు పరిశీలించి, లబ్దిదారులతో యూనిట్ల అభివృద్ధి గురించి, లోభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల మంజూరుకు ముందు ఏం చేసేవారు, అప్పుడు ఆర్థిక స్దితి ఏలా ఉంది... ప్రస్తుతం ఏలా ఉంది...? అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల నిర్వహణ స్వయంగా చేసుకోవాలని, అప్పుడే లాభదాయకంగా ఉంటుందన్నారు. నిర్వహణ విషయమై శిక్షన ఇచ్చినట్లు, అవసరమైతే అధికారుల సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. పశువైద్యులు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి గ్రౌండింగ్ అయిన గొర్రెలు, డెయిరీ యూనిట్లకు కావాల్సిన చికిత్సలు అందించాలని, వాటి నిర్వహణ విషయమై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూనిట్ల నిర్వహణకు మంజూరు మొత్తం నుండి వాడరాదని, యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయంతోనే నిర్వహించాలన్నారు. దళిత బందు యూనిట్లను మరీంత అభివృద్ధి చేసుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. మొదటి దశలో యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు డబ్బులు ఇచ్చామని, మిగిలిన మొత్తం మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. లాభాదాయకమైన యూనిట్లను నెలకొల్పి లబ్దిదారులు స్వయంకృషితో యూనిట్లను బాగా అభివృద్ధి చేసుకొని, మరికొంతమందికి ఉపాధి కల్పించే స్దాయికి ఎదగాలని అన్నారు. అనంతసాగర్ గ్రామంలో దళితబందు పథకం ద్వారా నారపోగు లక్ష్మకి మంజూరైన కార్‌ను కలెక్టర్ అదించారు. అంతకుముందు కలెక్టర్ భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని



పురస్కరించుకుని రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆనంతసాగర్ గ్రామంలోని డా॥ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వదనద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ యూనిట్ల పరిశీలన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడీఇ శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి టి కిషన్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణీ జ్యోతి, జిల్లా సహకార అధికాఇర విజయకుమార్, జిల్లా పశుసంవర్ధక అదికారి డా॥ వేణు మనోహర్, జిల్లా వ్యవసయ అధికారిని సరిత, ఇఇపీఆర్ కెవికె శ్రీనివాస్, చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహాశీల్దార్ మంగీలాలన, గ్రామ సర్పంచ్‌లు కుటుంబరవు, మంగతాయమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ: డ్రైవర్ అక్కడికక్కడే మృతి



*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

మొక్కజొన్న లోడుతో వేగంగా వెళ్లుతున్న లారీ ఎదురుగా వస్తున్న అప్పి ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం మర్రిగూడెం స్టేజి వద్ద మంగళవారం రాత్రిచోటు చేసుకుంది. ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లుతున్న లారీ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో మరిపెడ బంగ్లాకు చెందిన ఆటో డ్రైవర్ మక్కల రమేష్ (36) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాద సమాచారాన్ని స్దానికుల ద్వారా తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసును విచారిస్తున్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కెఆర్ఎల్ మృతి

*చింతకాని, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*



మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన నేరడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కోట రవీంద్రలక్ష్మీప్రసాద్ (కెఆర్ఎల్) గుండెపోటుకు గురై మంగళవారం మృతి చెందారు. నేరడలో పనిచేసునతన్న ఈయన ఖమనమంలో నివాసం ఉంటున్నాడు. ఈ యన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాయపట్నం మాజీ సర్పంచ్ కోట నాగభూషణం కుమారుడు. ఆయనకు భార్య ఇరువురు పిల్లలు కాగా వైద్య అభ్యసిస్తున్న పెద్ద కుమారుడు ఏడాదిన్నర క్రితం గుండెపోటుతో మృతి చెందడం జరగగా ప్రస్తుతం కెఆర్ఎల్ ప్రసాద్ కూడా గుండె పోటుతోనే మృతి చెందడం గమనార్హం. స్నేహశీలుగా మృదుస్వభానిగా అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆత్మీయులుగా పలకరించే ప్రసాద్ మృతి పట్ల ఉపాధ్యాయులు, స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. రాయప ట్నం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయుకు సేవలందించిన ఈయన ప్రవృత్తిగా జర్నలిస్టుగా కూడా పనిచేస్తున్నారు. మరణవార్త తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, అధికారులు, మిత్రులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతదేహాన్ని స్వగ్రామం రాయపట్నానికి తరలించి బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## 10వ మధిరలో అండర్ 16కబడ్డీ పోటీలు

*మధిర,డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

మధిర మండల కేంద్రంలోని పీఈటీ, పీఈడి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 10గంటల నుండి మధిర మండల కేంద్రంలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో అండర్ 16కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగాఆ నిలిచిన క్రీడాకారులని 13న ఖమ్మం పట్టణంలో జరిగే జిల్లా స్దాయి కబడ్డీ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు.

### సమాజం మార్పునకు అంబేద్కర్ ఆశయాలను పాటించాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో డాక్టర్ బిఆర్.అంబ్కేర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బిఏ ఇంచార్జ్, అకాడమిక్ కోఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య పాల్గొని అంబేద్కర్ ఫోటోకి పూలమాలతో నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ డి.భద్రయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజం మార్పుకు మనమందరం పాటించాలని ఆకాంక్షించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ వి.కామేశ్వరరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఎన్నో ఆటాంకలు, అవమానాలు ఎదుర్కొని వివక్ష లేని సమాజ నిర్మాణం కొరకు ఆయన పోరాటం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌సీ ఇంచార్జ్ డి.వీరన్న, బిజెడ్‌సీ ఇంచార్జ్ ఎస్.శ్యాంప్రసాద్, అధ్యాపకులు ఎం.కిరణ్‌కుమార్, వీరాస్వామి, వెంకటేశ్వర్లు, బాలాజీ, సురేష్, వేణు, భవాని, సాంబయ్య, వెంకటరమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం-కెవిపిఎస్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీలో అంబేద్కర్ వర్ధంతి సభ నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈనాటి పాలకులు రాజ్యాంగాన్ని విస్మరిస్తూ రాజ్యాంగ సంస్థలని నిర్వీర్యం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని అందువలన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ప్రజలు స్వేచ్ఛను కోల్పోయి, నిర్భంధానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.లక్ష్మీ, పి.లక్ష్మీకాంత, రామకృష్ణ, కెవిపిఎస్ నాయకులు చేగొండి శ్రీనివాస్‌రావు, గుండె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ వర్ధంతి

**చంద్రుగొండ,:** చంద్రుగొండలో అంబేద్కర్ వర్ధంతిని ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఆదివాసీ నాయకులు బుర్ర సురేష్, బీఎస్పీ నాయకులు చంటి తదితరులు పాల్గొన్నారు.




## కుష్టురహిత సమాజం కోసం కృషి చేద్దాం



*మధిర, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

సమాజంలో కుష్టు వ్యాధిని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి మంగళవారం కోరారు. పట్టణంలోని 12వ వార్డులో దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికరి శశిధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది లెప్రసి పై ఇంటింటి సర్వేను నిర్వహించారు. కుష్టువ్యాధి, మచ్చలు గుర్తింపులో భాగంగ నిర్వహించిన ఈ సర్వేలో పారామెడికల్ సిబ్బందితో పాటు 12వ వార్డు కౌన్సిలర్ మొండితోక నాగరాణి పాల్గొన్నారు. అనంతరం వంటిపైన మొద్దు బారిన ననొప్పి లేని స్పర్శ లేని గోధుమవర్ణం కలిగిన మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియపర్చాలని నాగరాణి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంవో భద్రు, పీహెచ్ఎన్ పద్మావతి, హెచ్ఎస్ సుబ్బలక్ష్మీ, లెప్రసీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య, ఎఎన్ఎంలు వి విజయకుమారి, జె విజయలక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా పీహెచ్‌సి పరిధి హెచ్ఇవో గోవింద్, డా॥ శశిధర్, ఎల్‌సీడీసీ సర్వే పనితీరును పర్యవేక్షణ చేస్తున్నారు. పీహెచ్‌సీ పరిధిలో పారామెడికల్ సిబ్బంది అందరూ పాల్గొని కుష్ఠువ్యాధి సర్వే చేస్తున్నారు. మధిర మున్సిపాలిటీ 15వ వార్డులో కుష్ఠువ్యాధిపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేని కౌన్సిలర్ కోనా ధనికుమార్ పరిశీలించారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పల్లి వేట ఉత్సవం



*మధిర, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

మధిర పట్టణం లడక బజార్‌లో గల అయ్యప్ప నగర్‌లో వేంచేసి ఉనన శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు (పల్లి వేట ఉత్సవాన్ని) మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత నెల 30వ తేది నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉంచి అయ్యప్ప స్వాములు, భక్తులు పురవీధుల్లో బాణాసంచా కాలుస్తూ, డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో స్వామివారిని ఘనంగా ఊరేగించారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఊరేగింపు పట్టణంలోని అన్ని ప్రధాన వీదులలో రాత్రి వరకు కొనసాగింది. రాత్రి స్వామి వారు తిరిగి ఆలయం వద్దకు చేరుకున్న అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహం ఉంచి పల్లికురుప్పు (సయ్య)కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు అయ్యప్ప స్వాములు భక్తులు ఆలయం మండపంలో నిద్ర చేశారు. అయ్యప్ప స్వామి ఊరేగింపు సందర్భంగా స్దానిక లడకబజారుకు చెందిన దేశభక్త యువజన సంఘం, అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయం వద్ద నుండి రైల్వే గేట్ వరకు కొబ్బరి మామిడి ఆకుతో అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం స్వామి వారికి ఆరట్టు (నదీస్నానం) నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆలయం వద్ద నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని వైరా నది వరకు ఊరేగింపుగా తీసుకువెళ్ళి నదీ స్నానం నిర్వహించి నదీ తీరం వద్ద విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆస్వామి వారికి అభిషక్త్రించిన పసుపు, కుంకుమలను మహిళల సౌభాగ్యం కొరకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయం వద్ద అయ్యప్పలకు, భక్తులకు మహాఅన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదములను స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.




## క్రీడా ప్రాంగణాలు, నర్సరీల ఏర్పాటు పనులు ప్రారంభం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*



మండలంలో పల్లె క్రీడా ప్రాంగణాలు, నర్సరీల ఏర్పాటుకు సంబంధించిన పనులను ఎంపీపీ భూక్యా సోనా ప్రారంభించారు. మండలంలోని గట్టుమల్ల, రేగళ్లపాడు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు స్థలాలు గుర్తించడంతో పాటు, బావోజీతండా, గట్టుమల్ల, హర్యాతండా, రేగళ్లపాడు తండా పంచాయతీల్లో నర్సరీలు ఎంపీపీతో ప్రారంభం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, ఎంఆర్‌వో నాగరాజు, ఆర్ఐ నరసింహారావు, సర్పంచ్ రత్ని, ఈసీ సత్యనారాయణ, కార్యదర్శులు హన్నా, సంధ్య, శ్వేత, ఇస్మాయిల్, టీఏ నాగరాజు, ఫీల్డ్ అలసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*సుజాతనగర్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగ అన్నారు. మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు అచంచలమైన కృషి చేసిన మహనీయుడు, రాజ్యాంగ ప్రధాన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాసాని ఐలయ్య, నాగా సీతారాములు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండె వీరహన్మంతరావు, సర్పంచ్ సీకా కృష్ణవేణి, సత్యనారాయణ, ఎంపీటీసీ శోభారాణి, శ్రీనివాస్, మల్లెల రామనాథం, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలి

*సుజాతనగర్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*



అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ హక్కుల సాధనకై ఉద్యమిం చాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రరధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల ంలోని రాఘవాపురం గ్రామంలో ప్రపంచ మేధావి, నవభారత నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. గుండేటి ఆదినారాయణ, కత్తి బాలకృష్ణ, వెంకన్న, మురిపిటి సాయమ్మ, గుండేటి భద్రమ్మ, దేబెందుల అంజమ్మలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వేడుకలు

*ములకలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని జగన్నాధపురంలో అంబేద్కర్ యూత్(ఏజెన్సీ దళిత సేవాసంఘం) ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతాయిగూడెం సర్పంచ్ కారం సుధీర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, పంచాయతీ కార్యదర్శి ఎండీ.ఇబ్రహీం, ఏజెన్సీ దళిత సేవాసంఘం మండల అధ్యక్షుడు చిట్లూరి వెంకట్, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.యూసఫ్, రక్షణ సేవాసమితి మండల అధ్యక్షుడు జంపాల హరికృష్ణ, కనకం నాగుబాబు, కనకం కృష్ణవంశీ, నాగబాబు, గద్దల నాగరాజు, గిరిబాబులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.



**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో**

ములకలపల్లిలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్.అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ మండల అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సయ్య, వర్సా శ్రీరాములు, బండారి కొండయ్య, విమల తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం సర్పంచ్ సస్పెండ్

*ములకలపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సున్నం సుశీలను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. సీతారాంపురం పంచాయతీలో బంధువుల ప్రమేయంతో పంచాయతీ సర్పంచ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్నట్లు నిర్ధారించిన కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం సర్పంచ్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే సర్పంచ్‌పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదైన విషయం తెలిసిందే.

## మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా పలు గ్రామాల్లో మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి జరిగింది. బర్మాక్యాంప్, రామవరం మెయిన్ సెంటర్, రామవరం అంబేద్కర్ భమాన్, త్రీ ఇంక్లైన్, ధన్బాద్, రుద్రంపూర్ పంచాయతీల్లో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గంధం కల్పన, కుంచె, లావణ్య, గుడివాడ రాము, దాసరి అశోక్, సురేష్, శ్రీకాంత్, రంగారావు, హరినాథ్, మూర్తి, గంగాధర్, ఎల్ఐసీ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

*పాల్వంచ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*

అంబేద్కర్ స్ఫూర్తితో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధనకై ఉద్యమించాలని బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్ అన్నారు. పాల్వంచ పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలో, రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం ఉన్న కేవలం 27 శాతం మాత్రమే అమలు చేయడం అగ్రవర్ణ, మతోన్మాద బీజేపీ పార్టీకి సిగ్గు చేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అర్ధమవుతుందని మండిపడ్డారు. అంబేద్కర్ స్ఫూర్తితో బీసీలు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికా, కుమారి, లలిత, మార్తమ్మలు పాల్గొన్నారు.



## క్రమబద్ధీకరణ పట్టా పంపిణీలో అవకతవకలపై ఫిర్యాదు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో క్రబద్ధీకరణ పట్టాల జారీ చేసినర జీవోనంబర్ 76లో జరిగిన అవకతవకలపై బీజేపీ నాయకుడు లక్ష్మణ్ అగర్వాల్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి వినతి పత్రాన్ని పంపించారు. సర్వే నంబర్ 141, 142, 143లో జూలై నెలలో విడుదల చేసిన సమారు 1570 మంది ధరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకొని ఉన్నారని, జిల్లా కలెక్టర్ సర్వే కోసం స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారని, కానీ వారిలో కొంత మంది నివాసం ఉండట్లేదని అధికారులు రిజెక్టు చేశారన్నారు. గత 70 సంవత్సరాలుగా వారు ఇక్కడే నివాసం ఉంటున్నారు కానీ కొన్ని ఇళ్లు కూలిపోవడంతో వారు ఒక గది నిర్మించుకొని ఉంటూ ఖాళ్ళ స్థలాలను కాపాడుకుంటూ అద్దె ఇంట్లో నివసిస్తున్నారన్నారు. పట్టా వస్తే లోన్ తీసుకొని ఇళ్లు నిర్మించుకుందామని ఎదురుచూస్తున్న వారికి న్యాయం జరగడం లేదని, అధికారులు నివాసం ఉండట్లేదని రిజెక్టు చేయడమే దీనికి ముఖ్య కారణమని, రిజెక్టు చేసిన వాటిలో మరలా విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.

## సుమారు 50 నాటుకోళ్లు మృతి

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*



మండలంలోని మైలారం పంచాయతీలో మంగళవారం సుమారు 50కి పైగా నాటుకోళ్లు మృత్యువాత పడ్డాయి. అసలు విషయం ఏంటేంటే... సమీప వరి పొలాల్లో గింజలు తిని పంటను నాశనం చేస్తున్నాయని రైతులు రేషన్ బియ్యంలో పురుగుల మందు వేసి పొలాల్లో చల్లడంతో వాటిని తిన్న కోళ్లు ఒకేసారి మృతి చెందాయి. దీంతో గ్రామంలో కోళ్ల పెంపకం దారులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇందుకు కారకులైన రైతులతో గొడవకు దిగినట్లు తెలుస్తోంది.

## పేకాటరాయుళ్ల అరెస్టు

*జూలూరుపాడు, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*

గుండ్లరేవు గ్రామ శివారు వ్యవసాయ పొలాల వద్ద కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని ఎస్సై గణేష్‌కు నమ్మదగిన సమాచారం రాగా వెంటనే తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఇద్దరు పంచులను పిలిపించి పంచనామా నిర్వహించారు. పంచుల సమక్షంలోనే పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారి వద్ద నుంఇచ రూ.3500 నగదును స్వాధీన పర్చుకొని ఆరుగురు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు.

# ఘనంగా హోంగార్డ్స్ 60వ రైజింగ్ డే వేడుకలు

- పాల్గొన్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో హోంగార్డ్స్ 60వ రైజింగ్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పాల్గొన్నారు. హోంగార్డ్స్ ప్లాటూన్ కమాండర్ ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లాలోని హోంగార్డ్స్ నాలుగు ప్లాటూన్స్‌గా ఏర్పడి రైజింగ్ డే పరేడ్‌ను నిర్వహించడం జరిగిందని అన్నారు. పరేడ్ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్‌శాఖలో హోంగార్డుల సేవలు అభినందనీయమని, పోలీస్ శాఖలో



అంతర్భాగమై పనిచేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న హోంగార్డు ఆఫీసర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల నేపథ్యంలో కూడా నిరంతరం విధులు నిర్వర్తించి ప్రజలకు అండగా ఉన్నారన్నారు. 54 మంది హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఎస్పీ శ్రీనివాసరావు, పరేడ్ కమాండర్ శేషు శ్రీనివాస్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ స్వామి, హోంగార్డులు ఆర్ఐ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కామరాజు, ఆర్ఐ ట్రైనింగ్ నాగేశ్వరరావు, ఆర్ఐ ఆపరేషన్స్ ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## వసతిగృహాన్ని సందర్శించిన డీఎస్సీడీవో

చండ్రుగొండ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి అనసూయ ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో జరుగుతున్న మరమ్మతు పనులు, పెయింటింగ్ పనులను తనిఖీ చేశారు. అన్ని వసతి గృహాలకు పేయింటింగ్ వర్క్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సీడీవో లక్ష్మారావు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

జూలూరుపాడు, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:



ఐటీడీఏ పరిధిలో హాస్టళ్ల, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా కోశాధికారి గోపాలరావు డిమాండ్ చేశారు., మండలంలోని నర్సాపురం ఆశ్రమ పాఠశాల వర్కర్ల ధర్నా శిబిరానికి ఆయన హాజరై వర్కర్ల దీక్షలను ప్రారంభించి సమ్మెకు మద్దతు తెలిపారు. 39 రోజులుగా వర్కర్లు సమ్మె చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు. బానోత్ రాజు, దారావత్ శంకర్, రాంబాయి, తులసి, శంకర్, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

పాల్వంచ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచం గర్వించదగిన ప్రముఖుల్లో ముఖ్యుడు మన అంబేద్కర్ అని, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని, రాజ్యాంగ శిల్పి, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత,



సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారతరత్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జలీల్, చాంద్‌పాషా, చారీ, లోగాని మురళి, షఫీ, బద్ది కిషోర్, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, భద్రు, నరేష్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్‌ఫోరం

చుంచుపల్లి, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ పథకం రెండవ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక (ఓపెన్ ఫోరం) గ్రామసభను నిర్వహించారు. గత నెల 22వ తేదీ నుంచి రికార్డుల సేకరణ, ఫీల్డ్ విజిట్, గ్రామసభల నిర్వహణ అనంతరం నేడు నిర్వహించిన ఓపెన్‌ఫోరంలో ఎంపీపీ బాదావత్ శాంతి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సకినాల రమేషన, డీపీఓ రమణ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎడవల్లి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త: బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రముఖ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని అన్నారు. సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, సకినాల వెంకటేశ్వరరావు, పల్లవు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, జలీల్, ఫక్రుద్దీన్, వాలీ, జక్కుల శ్రీనివాస్, ఫైజుద్దీన్, బొజ్జ వెంకట స్వామి, రాంనాయక్, శనగ లక్ష్మణ్, బట్టు గణేష్, భూక్యా శ్రీనివాస్, వేలేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

కొత్తగూడెం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని కొత్తగూడెం బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జునరావు, సాయి, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్‌లు పాల్గొన్నారు.

## అధికారులు మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులకు సహకరించాలి

పాల్వంచ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త: ప్రభుత్వ అధికారులు మండలం అభివృద్ధికై ప్రజా ప్రతినిధులకు సహకరించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మడి సరస్వతి అధ్యక్షతన నిర్వహించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎంపిక చేసిన ప్రజా ప్రతినిధులు, ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ఇబ్బందులు పడతారన్నారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని అన్నారు. మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలకు విధిగా హాజరుకావాలన్నారు. ఎంపీపీ మడివి సరస్వతి, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, తహసీల్దార్ రంగా ప్రసాద్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీవో నారాయణ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## పీవీకే గనిలోకి దిగిన ఎండీ రజాక్

కొత్తగూడెం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త: ఇటీవల పీవీకే 5 మైన్‌లో పైకప్పు కూలి ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలైన విషయం విధితమే. అండర్ గ్రౌండ్‌లో పైకప్పు కూలిన ప్రదేశాన్ని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య పరిశీలించారు. అనంతరం గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ షాకీర్‌తో పనిప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలని, కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారితో మాట్లాడటం జరిగిందని అన్నారు. సివిల్ ఏజీఎం సూర్యనారాయణ, పీవీకే 5 గని వైండింగ్ ఇంజన్ జనరేటర్‌కు కావాల్సిన షెడ్‌ను త్వరగా నిర్మించాలని కోరారు. ఆయన వెంట రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



## పీవీకేలో కొండా లక్ష్మణ్‌రావు సంతాపసభ

కొత్తగూడెం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త: పీవీకే 5 గనిలో ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్‌గా పనిచేస్తూన్న కొండా లక్ష్మణ్‌రావు అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా మంగళవారం సంతాప సభను పీవీకే5లో ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ యూనియన్, ఏఐటీయూసీ, సీ రిలే కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొని సంతాపం తెలిపారు. ఎండీ రజాక్, కూసన వీరభద్రం, ఏఐటీయూసీ నుంచి నాగేశ్వరరావు, సీ రిలే ఇంచార్జి ఈశ్వరయ్య, చిలక రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో అద్భుతంగా మాక్ పార్లమెంట్ సభ

**సారపాక, ప్రభాతవార్త:**

స్థానిక సారపాక బ్రిలియంట్ హైస్కూల్, జూనియర్ కాలేజ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులు మాక్ పార్లమెంట్ సమావేశంను ఎంతో అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎస్ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు మాక్ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులకు సంబంధించిన ప్రశ్నల బాణాలకి అధికారపక్షం సమాధానాలు దొరకక ఉక్కిరిబిక్కిరి అయ్యేలా చేశారు. ఈ సమావేశాన్ని చూస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రదర్శనను ఎంతగానో కొనియాడారు. అనంతరం బిఎస్ఆర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో ఎన్నో పరిశోధనలు చేసి భారత రాజ్యాంగ వ్యవస్థాపన కోసం ఎంతో




కృషి చేశారు. భారత ప్రభుత్వంచే అత్యున్నత పౌర పురస్కారమైనటువంటి భారతరత్నను అందుకున్న ప్రపంచ మేధావిగా భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అని, ఆయన కొందరు అనుకున్నట్లు కొందరు వాడు కాదు. అందరివాడు నేడు భారతదేశం ఈ విధంగా ఉంది అంటే దానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అని ఆయనను కొనియాడారు. ఒక్కొక్క మతానికి ఒక్కొక్క మత గ్రంథం ఉన్నట్లుగా భారత రాజ్యాంగాన్ని రచించి సమాజంలో అన్ని మతాలు ఒక్కటే అని తాను రచించిన రాజ్యాంగం ద్వారా విధులు హక్కులు అందరకీ ఒకేలా ఉపయోగపడే విధంగా భావి భారత పౌరులకు దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప రాజ్యాంగ శిల్పి, న్యాయవాది, సామాజిక కర్తగా దేశానికి ఎన్నో గొప్ప సేవలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. విద్యార్థులంతా కూడా ఆయన స్ఫూర్తితో అంబేద్కర్ ఆశయాకలు అనుగుణంగా నడుచుకోవాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతమైన స్థానాలకు చేరాలని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సమావేశంలో బిఎస్ఆర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నత్తనడకన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు

**-పేదలకు సొంతింటి కల నెరవేరేనా ..?**

**-సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని, పేదోడి సొంతింటి కల నెరవేరేది ఎప్పుడోనని సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో సీపీయం పార్టీ ఆద్వర్యంలోని డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దివంగత



మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ప్రారంభించిన 25 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదని, పనులు నత్తనడకన సాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని, నిర్మాణాలు కూడా నాసిరకంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. ఇళ్ళులేని పేద వారికి ప్రభుత్వ స్థలం కేటాయించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, బొల్లి సత్యనారాయణ, కుమ్మరికుంట్ల సాంబశివరావు, బొల్లి సాయిబాబు, ప్రమీలా, పలువురు సీపీయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**-పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతిని దుమ్ముగూడెం మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సంఘాల ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ ఆద్వర్యంలో ములకపాడు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ పార్టీ



ఆద్వర్యంలో ములకపాడులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాపరినిర్వాన్‌దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అలాగే నర్సాపురం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు విస్సంపల్లి నర్సింహారావు, కనుకు సాగర్, కంచెర్ల సింహాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, వేమన రెడ్డి, కనుబుద్ధి దేవా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కణితిరాముడు, జానిపాషా, మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, జ్యోడి కొండయ్య, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, తోట రమేష్, కొత్తూరి సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్‌టీఎఫ్ బృందం పర్యటన

**-ఎన్‌టీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఆదివాసీల రక్షణ చట్టాలు, ఆదివాసీల జీవన విధానం, ఆదివాసీ అటవీ సంరక్షణ చట్టాలు, రాజ్యాంగ పరిధిలో ఆదివాసీలకు ఉన్న హక్కులు, వాటి అమలులో భాగంగా నీరు గార్చుతున్న సందర్భంగా చట్టాల మీద సమగ్ర అమలకు సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాల్సి న అవసరం ఉండడంతో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఉషాకిరణ్ ఉమ్మడిఖమ్మం జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాలలో పర్యటనలు చేస్తారని, ఎన్‌టీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ .. ఇటీవల కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల మీద జరుగుతున్న దాడులు, మొదలైన విషయాలపై ఆదివాసీలకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి, ఆదివాసీలకు కావాల్సి న రక్షణ చర్యలకు సంబంధించి ప్రభుత్వం తీసుకోవాల్సి న చర్యలకు సంబంధించిన అనేక సూచనలు చేయడం ఈ పర్యటన ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. 1/70 చట్టం, పెసా చట్టాల అమలు సమగ్రంగా చేసి ఉంటే ఆదివాసీ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఆ చట్టాల మీద అవగాహన కల్పించి ఉంటే ఆదివాసీల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ఉంటే ఇన్ని సమస్యలు ఉండేవి కాదని వాపోయారు. ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మరణం దురదృష్టకరమని, అనుకోకుండా యాదృశ్చికంగా జరిగిన సందర్భం అని, గుత్తికోయలందరూ కలిసి దాడి చేయలేదని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఫారెస్టు డిపార్టుమెంట్ నోటీసులు ఇచ్చి అక్కడి నుండి గుత్తికోయలను వేరే ప్రాంతానికి తరలించడం చట్ట వ్యతిరేకమని, బెండాలపాడు గ్రామపంచాయతీ గుత్తికోయలను తరలించాలని చేసిన గ్రామపంచాయతీ తీర్మాణం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. ఎన్‌టిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశంలో పుట్టడం మన అదృష్టం

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో పుట్టడం భారతదేశ ప్రజలు చేసుకున్న అదృష్టమని, అంబేద్కర్ ఆలోచనలు ఆయన చూపిన మార్గం ఈ దేశానికే అందించిన రాజ్యాంగం ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని నిలబట్టెడమే కాకుండా ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమానత్వంలో కూడిన స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన లౌకికవాదం, సర్వసత్తాక గణతంత్ర భారతదేశాన్ని అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా రూపొందించారని, ఆయన అడుగు జాడలో నేటి తరం యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బంధం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా 2వ విడత కంటి వెలుగు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



ఖమ్మం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :
రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళికాబద్ధంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల కలెక్టరేట్ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వైద్యశాఖ కమిషనర్ శ్వేత, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, హైదరాబాద్ నుండి వైద్య శాఖ కార్యదర్శి సయ్యద్ అలి ముర్తుజా రజ్వీతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి, 2వ విడత కంటి వెలుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రజల కంటి సమస్యలు తొలగించుటకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని, 2వ విడత కార్యక్రమం 2023 జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగ సమర్ధవంతంగా నిర్వహించుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా కంటివెలుగు శిబిరాల షెడ్యూల్‌ను పంచాయితీ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో తయారు చేయాలని మంనరతి ఆదేశించారు. జిల్లాలో ఉన్న జనాభాకు అనుగునంగా అవసరమైన మేర బృందాలను సన్నద్ధం చేసుకోవాలని, గతంలో 827, బృందాలు కంటి వెలుగులో పని చేయగా, ఇప్పుడు ఆ సంఖ్యను 1500లకు పెంచినట్లు పేర్కొన్నారు. ప్రతి టీమ్‌లో ఒక డాక్టర్, అప్తోమెట్రిస్ట్, ముగ్గురు ఆశాలు, ఇద్దరు ఎఎన్‌ఎంలు, 1డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు సీహెచ్‌వోలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. జిల్లాలో బృందాలకు వసతి సౌకర్యం ఏర్పాట్లను కల్పించడం జరుగుతుందని, ప్రతి రోజు ఉదయం 9గంటలకు గ్రామాల్లో వార్డుల్లో శిబిరాలు ప్రారంభించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని రీడింగ్ కళ్ళద్దాలను జిల్లాలకు పంపుతామని, వాటిని పీహెచ్‌సీల ద్వారా బృందాలకు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో సమావేశంలో సానదనిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డా॥ బి మాలతి, జడ్పీ సీఈవో వివి అప్పారావు, ఉప జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా॥ రాంబాబు, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తపై చైర్మెన్ సమరశంఖం

**-మాటలతో కాకుండా చేతలతో అవగాహన కల్పిస్తున్న ఇల్లెందు చైర్మెన్**

**-రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ప్రథమ పౌరుడి పనితీరు**

**-పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తిన చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు**

**-స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో దేశంలోనే నెం.1గా నిలిచేవిధంగా కృషి**

**-చైర్మెన్‌కు ఏమాత్రం తీసిపోకుండా కమిషనర్ ముందడుగు**



ఇల్లెందు టౌన్, ప్రభావార్త:
ప్రార్ధించే పెదవుల కాన్న ...సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడి...మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపించాలి అనే మాటలకు...అవగాహన కల్పించడమే కాకుండా ఆచరణలో చేసి చూపించాలనే దృఢ నిశ్చయంతో ఇల్లెందు పురపాలకాన్ని రాష్ట్రంలోనే కాకుండా




దేశంలోనే నెం.1మున్సిపాలిటీగా తిర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు. ఇప్పటికే ఇల్లెందు పురపాలకం ముడు దఫాలుగా ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డులను అందుకోవడంతో పాటు జాతీయ స్థాయిలో ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులో 18వ స్థానంలో నిలిచిన విషయం అందరికీ తెలిసిందే..అదే స్పూర్తితో అదే అకుంటిత దీక్షతో స్వచ్ఛ సర్వక్షణ్ 2023వ సంతవ్సరంలో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఇల్లెందు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో స్వయంగా ఇల్లెందు మున్సిపల్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ పురవీధుల్లో, ప్రధాన రహదారుల్లో అనునిత్యం పారిశుద్ధ్య కార్మికులకు ఏ మాత్రం తీసిపోకుండా వారితో పాటు వార్డులోని చెత్తను ఎత్తుతూ..ఇళ్ల నుంచి చెత్తను సేకరిస్తూ..చెత్త వాహనాన్ని నడుపుతూ చెత్తను స్వయంగా మున్సిపల్ చెత్తవాహనాల్లో వేయడం చెప్పుకోదగ్గ విషయమనే చెప్పొచ్చు. స్వయంగా ఇల్లెందు ప్రథమ పౌరుడు, మున్సిపల్ చైర్మెనే ఉదయాన్నే వార్డుల్లో పర్య టిస్తూ స్వయంగా ఇళ్ల ముందుకు నేరుగా చెత్తవాహనాన్ని నడుపుతూ వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు ప్రధాన రహదా రులు, దుఖాణాల ఎదుట పడిఉన్న చెత్తను స్వయంగా తానే తీసి చెత్తబుట్టల్లో వేస్తుండటంతో అవగాహన ఏమో కానీ నేరుగా ప్రజలకు తమ విధులను, బాధ్యతలను చెప్పకనే చెబుతుండటం పట్ల ప్రజలను సైతం ఆలోచింప చేస్తుందనే చెప్పొచ్చు. ఇప్పటికే ప్రతి వార్డుతో పాటు, ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించిన నేపథ్యంలో ఇక తడి, పొడి చెత్త సేకరణతో పాటు జీరో వేస్టేజ్ పురపాలకంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశ్యం పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన చెత్తరహిత పురపాలకంగా అందించాలన్న ధ్యేయంగా నిత్యం పారిశుద్ధ్య కార్మికులతో ముందుకు సాగుతూ పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా డ్రెస్‌కోడ్‌తో విధుల్లో పాల్గొంటుండటంతో ప్రజల్లో తడి, పొడి చెత్తపై బలమైన ఛైతన్యాన్నే తీసుకొస్తున్నరనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఇదే పద్ధతిలో ఇల్లెందు పురపాలక ప్రజలు సైతం పాలకులకు, పురపాలక సిబ్బందికీ చేయూత నందిస్తే ఇల్లెందులో జీరో వేస్టేజ్‌తో పాటు, చెత్త అనేదే కనుమరగయ్యే అవకాశం లేకపోలేదు. గత 20 రోజులుగా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా చేస్తున్న పనుల తీరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పురపాలక పాలకులు, అధికారులకు ఆదర్శంగా నిలుస్తుండటంతో పాటు మార్గదర్శకులుగా నిలుస్తున్నారనే మాటలు బహిరంగంగా వినబడుతున్నాయి. ఏదో ఒక రోజు, లేదా రెండు రోజులు మాత్రమే కార్యక్రమ ప్రారంభాల్లో పాల్గొని అనంతరం చేతులు దులుపుకునే పాలకులకు ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తారని పుర ప్రజలు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇల్లెందు పురపాలకానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థాణంలో నిలవాలంటే పాలకులు, పురపాలక సిబ్బంది మాత్రమే కాకుండా సంపూర్ణ సహకారాలు ప్రజలు అందిస్తేనే అది సాధ్యమవుతుందని చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళిలు పేర్కొంటున్నారు.




# ఓటు వజ్రాయుధం

## ప్రియదర్శినిలో ఓటరు నమోదు అవగాహన సదస్సు

ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :



ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ద్వారా ఓటర్ నమోదు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ తరుపున నోడల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్ విద్యార్ధులతో మాట్లాడి ప్రజాస్వామ్యం, ఓటు హక్కు విలువ తదితర అంశలపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు అనేది ఒక వజ్రాయుధమని, ఓటు హక్కు కలిగి ఉన్నప్పుడే ప్రజాస్వామ్యంలో గుర్తింపు లభిస్తుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వంకాయలపాటి రామారవు, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటింగ్ ఆపీసర్ విల్సన్, అధ్యాపక సిబ్బది పాల్గొన్నారు.

# కంటి వెలుగు నిర్వహణకు సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలి

కొత్తగూడెం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:
కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు వార్డులు, గ్రామ పంచాయతీ వారీగా సూక్ష్మ కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టరన అనుదీప్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆయన మున్సిపల్, పంచాయతీ అధికారులతో సమీక్షించారు. వచ్చేనెల 18 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మకంగా చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై వైద్య, మున్సిపల్, పంచాయతీ , డీఆర్‌డీవో అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో 104 వార్డులలో ఈ కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న సమావేశానికి కంటి వెలుగు శిబిరాలు నిర్వహణకు భవనాలు గుర్తింపు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు సమగ్ర కార్యాయచరణ నివేదికలతో హాజరుకావాలని చెప్పారు. శని, ఆదివారాలతో పాటు ప్రభుత్వ సెలవులు తప్ప మిగిలిన అన్ని రోజుల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో దయానందస్వామి, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు రఘు, అంకుషావలి, శ్రీకాంత్, ప్రోగ్రాం అధికారి పర్నానాయక్, ఏవో గన్యాలు పాల్గొన్నారు.






## తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శం

**-మణుగూరు పోలీసు క్వార్టర్ల నిర్మాణానికి రూ.కోటి నిధులు**

**- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్6:*



తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు స్టేషన్ పనులు పరిశీలించారు. అనంతరం పోలీసు క్వార్టర్లను సందర్శించి క్వార్టర్ల నిర్మాణం, ఇతర సౌకర్యాల కోసం రూ. 1కోటి నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడగానే సీఎం కేసీఆర్ అభివృద్ధితోపాటు పోలీసు వ్యవస్థ ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, సీఐ ముత్యం రమేష్, ఎస్సై రాజ్‌కుమార్, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీటీసీ

**రేగా సమక్షంలో పార్టీలో చేరిక**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ దుర్గం సంజీవ,అదే గ్రామానికి మరి కొందరు మంగళవారం మణుగూరు క్యాంపు కార్యాలయంలో రేగా కాంతారావు సమక్షంలో టీఆర్ఎస్‌పార్టీలో చేరారు. రేగా కంతారావు వారికి పార్టీ ఖండవా కప్పి సదారంగా పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ చేస్తున్న ఆభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం మండలంలో తాటిగూడెం, దేవరనాగారం, వెంకటాపురం, బుర్థారం గ్రామాల్లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యలపై సంభదిత అధికారులుతో మాట్లాడి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్ర సురేష్, పూనెం శంకరయ్య, భూక్య రాందాస్, జలగం కృష్ణ, గొగ్గలి రవి, తధితరులు ఆయనవెంట ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*పినపాక ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, కార్యకర్తల ఆధ్వర్యంలో మండల పరిధిలోని జానంపేటలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలోని పౌరులు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను సక్రమంగా వినియోగించుకుంటూ బాధ్యత గల పౌరులుగా దేశ సార్వభౌమత్వాన్ని పెంపొందిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎన్నో దేశ విదేశాలు పర్చటించి అనుభవాలతో భవిష్యత్ తరాలకు గొప్ప రాజ్యాంగాన్ని నిర్మిండం జరిగిందన్నారు. బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన బహుజన వర్గాలు నేటికి స్వేచ్ఛగా అనుభవిస్తున్నారని అన్నారు. మండల నాయకుల పొనుగోటి చందర్‌రావు, చందా వరప్రసాద్, జరుపుల రాము, అత్తె లక్ష్మీనారాయణ, కట్టం సాయి, మాటూరి ప్రవీణ్, సింహాద్రి మనోజ్, యాలం బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

**-నేతకాని సంఘం ఆధ్వర్యంలో**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల నేతకాని సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ పాల్గొని ఇ బయ్యారం క్రాస్‌రోడ్ కూడలిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం నిర్మాణంలో బిఆర్ అంబేద్కర్ కృషి ఎంతో గొప్పదని అన్నారు. భారత దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు ఆతీతంగా రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను స్వేచ్ఛగా అనుభావిస్తున్నారు అంటే అది కేవలం అంబేద్కర్ లాంటి మహానుభావులు నిర్మించిన రాజ్యాంగం వలనే సాధ్యమయ్యిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం మండల అధ్యక్షుడు గుమాసు గోవర్ధన్, సంఘం నాయకులు జాడి రాంబాబు, జిమిడ సుమన్, శివ శంకర్, జాడి నరసింహ, జాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్6:*



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి, మణుగూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరకు ప్రపంచలోనే అతిపెద్ద రాజ్యాంగం అందించిన గొప్ప మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఆర్. రామిరెడ్డి, వట్టం రాంబాబు, రాజ్‌కుమార్, రమేష్, సృజన్, కలగూర శంకర్, ప్రభుదాసు, రవి, రాము, బాబ్‌జానీ, కృష్ణ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ రేగా కాళిక, అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు మండల టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి లెప్రసీ సర్వే

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్6:** మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే ప్రారంభించినట్లు మణుగూరు పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ దుర్గా నరేష్ తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలో లెప్రసీ సర్వేను పరిశీలించారు. ఈ నెల 22 వరకు సర్వే నిర్వహించనున్నట్లు మొత్తం 75 టీంలు పని చేస్తున్నాయని తెలిపారు. వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, స్వర్ణలత, దయామణి, జానకీ, పుష్పరాణి, రాంప్రసాద్, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

# పోలీసుల తీరు బాగులేదు

**-పక్క టీఆర్ఎస్ కార్యకర్తల్లా పోలీసులు వ్యవహరిస్తున్నారు**

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు**

*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, డిసెంబర్6:*

మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు అధికార టీఆర్ఎస్ మినహా ఇతర రాజకీయ పార్టీల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం బాగులేదని పక్క టీఆర్ఎస్ కార్యకర్తల్లా పోలీసులు పని చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు పోలీసులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మణుగూరు పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంపన సీతారామరాజు మాట్లాడుతూ పోలీసులు టీఆర్ఎస్ పార్టీకి బజనపరుల్లా మారి కార్యకర్తల్లా పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు గులాంగిరి చేస్తున్నారని ఆరోపించారు. రేగా ఆదేశాలతో బీజేపీ నేతలపై కేసులు పెడుతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతున్న లిక్కర్ స్కాంలో తన కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరు ఉండటంతో ప్రజల దృష్టి మరలచెందుకే ప్రధానిపై లేనిపోని అభండాలు వేస్తున్నారని సీఎం కేసీఆర్‌పై ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మకు కాషాయం వస్త్రాలు తొడిగి దహనం చేస్తుంటే అందుక సహకరించిన పోలీసులు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు బీజేపీ లీడర్లు ప్రయత్నించగా అడ్డుకుని దిష్టిబొమ్మ లాక్కొని వెళ్లి వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పినపాక నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ, పోలీసులు కలిసి ప్రత్యేక రాజ్యాంగం రాసుకున్నట్లుగా ఉందని జంపన పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీకి భజన చేయాలనే పోలీసు అధికారులు ఎవరైన ఉంటే తమ ఉద్యోగానికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలని హితవు పలికారు. గౌరవ ప్రదమైన పోలీసు వృత్తిలో ఉంటూ అధికార పార్టీకి గులాం గిరి చేయడం తగదని సూచించారు. సమాజంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని బీజేపీకి ఒకలా , టీఆర్ఎస్ పార్టీకి మరోలా ప్రత్యేకమైన హక్కులు కల్పించారా అని పోలీసులను ప్రశ్నించారు. అధికారం శాశ్వతం కాదని, ఎప్పుడూ ఒకే ప్రభుత్వం ఉండదన్న విషయాన్ని పోలీసులు గుర్తించుకోవాలని, ఇదే తీరుగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. దీనితో పాటు పోలీసు స్టేషన్ ఎదుట ధర్నాకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ బీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మేర్గు రవీందర్, మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, నాయకులు మీసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆలోచనలు అత్యంత ఆదర్శనీయం : ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :** అంబేడ్కర్ ఆలోచనలు ఎల్లప్పుడూ అత్యంత ఆదర్శనీయమని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 66వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ స్పూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆయన ఆశయాలను అమలు చేస్తూ నిజమైన అంబేడ్కర్ వాదిగా రాష్ట్రంలో పాలన చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాలన నేడు దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. నూతన సచివాలయానికి కూడా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టి దళితుల పట్ల చిత్తశుద్దిని చూటుకున్నారని అన్నారు. దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో త్వరలో ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. దళితులు, గిరిజనులు కూడా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పేరిట విదేశ్యాల్లో చదివే వారికి రూ.20 లక్షలు అందిస్తున్నారని తెలిపారు. విద్య అందుబాటులో లేకపోతే ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందో తనకు తెలుసని, స్వయంగా బాధితురాలినని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పథకాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఎదగడమే అంబేడ్కర్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే అభివర్ణించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, నిజయోవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన పోలీస్ ఉచిత శిక్షణ తరగతులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆధేశంతో నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై దేహదారుడ్య శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా సింగరేని ఏరియా యాజమాన్యం తెలియజేస్తూ గత నెల 3న సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకొని ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులందరికీ సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో కార్పోరేట్ సామాజిక బాధ్యత ద్వారా దేహదారుడ్య పరీక్ష కొరకు ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థుల సంక్షేమం కోసం దేహదారుడ్య పరీక్షకు తగ్గ పౌష్టికాహారాన్ని కూడా సింగరేణి సేవా సమితి అందించింది. అభ్యర్థుల కోరిక మేరకు ఫైనల్ రిటన్ టెస్ట్ కోసం వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ కూడా సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేని లైబ్రరీలో పొందుపరిచారు. దేహదారుడ్య పరీక్ష కొరకు ప్రకటించిన తేదీకి అనుగుణంగా ఈ నెల 11న సేవా సమితి ద్వారా అందించే ఉచిత శిక్షణను ముగిస్తున్నట్లు ప్రకటించారు. ముగింపు కార్యక్రమంలో అధికారులు డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, ఎంటీ పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ట్రైనర్ జైనులుద్దీన్, సేవా సమితి నుంచి సాంబయ్య, కిశోర్, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో ప్రారంభమైన ఇగ్నైట్ ఫెస్ట్







**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మండలం సుదిమళ్ల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో మంగళవారం విద్యా, వైజ్ఞానిక అంశాలకు సంబంధించిన పోటీలు నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించిన ఖమ్మం రీజియన్ స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్ కార్యక్రమం ప్రారంభ వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ గురుకులాల ఆర్సీవో, ఏపీవో జనరల్ హెచ్ డేవిడ్‌రాజ్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఆర్సీవో సంపత్‌కుమార్‌లు ప్రారంభించారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాల గురుకులాల ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాలకు ఏర్పాటు చేసిన జడ్జీలు, విద్యార్థులు 800 మంది పాల్గొన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో వ్యాసరచన పోటీలు, క్విజ్, ఫ్యాషన్ షో, చేతి రాత పరీక్ష, వీరియో రివ్యూ మొదలైన విభాగాలలో పోటీలు నిర్వహించారు. బుధవారం ఫ్యాన్సీ డ్రెస్సు, గ్రూప్ డ్యాన్స్, సోలో సాంగ్, యూత్ పార్లమెంట్ విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుణకుమార్ తెలిపారు.

## సోషల్ మీడియా కార్యకర్తలే పార్టీకి ముఖ్యం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులే పార్టీకి పట్టు అని ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరిసింగ్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా నాయకుల కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు పీవీ కృష్ణారావు, ఎంటెక్ మహేందర్, గిన్నారపు రాజేష్ పాల్గొన్నారు.

### నాసిరకం విత్తనాలు అమ్మేవారిపై పిడి యాక్టు నమోదు చేయాలి

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నాసిరకం పుచ్చకాయ విత్తనాలు అమ్మి ఎలాంటి రశీదులు ఇవ్వకుండా రైతులకు లక్షల రూపాయలు నష్టపరిహారానికి కారకులైన కర్షక్ మైగ్రో ఇరిగేషన్ సిస్టం ఏజెన్సీపై డిసిఎస్ జిగ్నాగోల్డ్ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 3 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రజా సంఘాల నేతలు బకరం శ్రీనివాస్, పందుల సైదులు, మానుపాటి భిక్షం, అయితగోని జనార్ధన్‌గౌడ్‌లు డిమా ండ్ చేశారు.

## లెప్రసీ విధులు పారితోషకం లేకుండా చేయం



**గుండాల, డిసెంబరు 6 ప్రభాతవార్త :** లెప్రసీ విధులు పారితోషకం లేకుండా చేయలేమని సిఐటియు నాయకురాలు వజ్జ సుశీల అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్స్‌తో కూడిన మెమోరండాన్ని డాక్టర్ రవిచంద్‌కు అందజేసారు. ఆశా వర్కర్లతో లెప్రసీ విధులు నిర్వహిస్తున్నారని అదనపు పనిభారాన్ని పెంచి వేతనం మాత్రం పెంచడంలేదని అన్నారు. ఆశాలకు పనిభారాన్ని పెంచి పనికి తగ్గ వేతనాన్ని పెంచకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణమే ప్రభుత్వం ప్రస్తుతం పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని లెప్రసీ డ్యూటీలకు పారాతోషకాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సారమ్మ, సరోజ, వినోద, పార్వతి, ఆదిలక్ష్మి, రమాదేవి, లక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త



## రక్షణతోకూడిన ఉత్పత్తిని సాధించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కోయగూడెం ఉపరితల గనిని జియం సేఫ్టి కార్పోరేట్ గురువయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపరితల గనిలో పని ప్రదేశాలను తనిఖీ చేసి ఎన్‌విఆర్ ప్రహ్లాద్‌ను వివరాల అడిగి తెలుసుకున్నారు.ఆనంతరం అధికారులకు ఉద్యోగులకు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, ప్రతి ఉద్యోగి తనకు నిర్ధేశించిన ఎస్‌వోపిల ప్రకారం రక్షణతో పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, మేనేజర్ సౌరబ్‌సుమన్, రక్షణాధికారి కె.ఎస్.ఎన్ రాజు, ఏరియా సేఫ్టి అధికారి పి.శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘననివాళి



**టేకులపల్లి,ప్రభాతవార్త:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ కలలుగన్న కుల,మత, వర్గరహిత సమాజం కోసం, ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకుని ప్రతీ ఒక్కరూ సమాజ సేవకు పాటు పడాలని పలువురు బేతంపూడి సొసైటి ఛైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, యంపీపీ భూక్య రాథ, తహాశీల్దార్ కె.వి శ్రీనివాసరావు, యంపీడీవో బాలరాజు, టేకులపల్లి సిఐ, ఎస్సైలు కోయగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్‌యం అమర్‌సింగ్, కోయగూడెం సింగరేణి ఉద్యోగులు, కార్మికులు అన్నారు. అంబేద్కర్ వర్ధింతి సంర్భంగా పలువురు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు.

## రూ.2 లక్షల ఎల్‌వోసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు నియోజకవర్గం పరిధిలోని టేకులపల్లి మండలం మద్రాస్‌తండా పంచాయతీ కొండంగులబోడు గ్రామానికి చెందిన జరుపుల వీరన్న అనారోగ్యంతో బాధపడుతుంటే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను సంప్రదించి హైదరాబాద్ నిమ్స్‌లో చేర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే రెండురోజుల్లోనే రూ.2 లక్షల ఎల్‌వోసీ చెక్కును తెప్పించి మంగళవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీరన్న పరిస్థితిని వైద్యులకు ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మద్రాస్‌తండా సర్పంచి రాజేందర్, వీరన్న అల్లుడు పాల్గొన్నారు.

# విద్యార్థులచే శతాధిక కవి పరిచయ కార్యక్రమం

## గోడపత్రిక ఆవిష్కరించిన ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో త్వరలో పాఠశాల విద్యార్థులచే శతాధిక కవి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంఇఓ కృష్ణయ్య మంగళవారం తెలిపారు. ఈ మేరకు శతాదిక కవి పరిచయ కార్యక్రమంకు సంబంధించిన గోడపత్రికను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. ప్రాచీన యుగం నుండి ఆధునిక యుగం వరకూ ఉన్న శతాదిక కవులను విద్యార్థులు పరిచయం చేయనున్నారు. విద్యార్థులలో భాషా చారిత్రక అంశాలను పెంపొందించుటకు, పోటీతత్వాన్ని పెంపొందించుటకు ఈ కార్యక్రమాన్ని రూపొందించామని మండలంలోన్ని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా సిఆర్‌పి



ప్రభాకరాచార్యులు, సిసిఓ మహబూబ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహారావు, వెంకయ్య, తాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడిపై సమీక్ష:

మండలంలో మన ఊరు మనబడి కార్యక్రమానికి ఎంపికైన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం మన ఊరు మన బడి కార్యక్రమంపై ఎంఆర్‌సిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఇఓ



కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలని , కాంట్రాక్టర్‌లకు ప్రధానోపాధ్యాయులందరూ సహకరించాలని అనానన‌రు. ఎంఇఓ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతీ పనికి సంబంధించిన ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, పనికి సంబంధించిన పూర్తి వివరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.




## యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా జల్లిపల్లి, రావెల్లి

*దమ్మపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



టిఎస్‌యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో జిల్లా కార్యదర్శిగా జల్లిపల్లి మురళీమోహన్, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులుగా రావెల్లి రమేష్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిది. కాగా వీరికి దమ్మపేట మండల శాఖ తరపున ప్రత్యేక అభనందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్, జె రమేష్, పి వెంకట నర్సమ్మ, రామారావు, వినోద్, శ్రీనివాసరావు, గోవిందరాజు, రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, కొండయ్య, చంద్రశేఖర్, కనకదుర్గ, లక్ష్మీకాంతం, అపర్ణ, నాగేశ్వరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల వికాసం అంబేద్కర్ చలవే



*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

అంబేద్కర్ వర్ధంతిని కొత్త లింగాల ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు .మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేతని, అంటరానితనం, వివక్షతతో పోరాడిన , రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం మనుధర్మాన్ని ఆచరణలో పెడుతూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని పేర్కొన్నారు.ఈ వర్ధంతి మండల కాంగ్రెస్ నాయకులు, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు రవిరాజు, కొత్త లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమల్ల బుచ్చయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కమటం వీరయ్య, బ్రహ్మం, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలోతు శివ, మాలోతు ప్రేమ్‌కుమార్, మలోతు రాము, మహిళా నాయకురాలు గాజుల ముత్తమ్మ, కృష్ణ, నర్సింహారవు తదితరులు పాల్గొన్నారు.

## 7,8 తేదీల్లో పీడీఎస్‌యు రాష్ట్ర మహాసభలు

*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

ఈ నెల 7,8వ,తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర 22వ,మహాసభలల్లోవిద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్, జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ కుమార్, అజ్మీర అఖిల్‌లు పిలుపునిచ్చారు. కామేపల్లి జూనియర్ కళాశాలలో మంగళవారం మాట్లాడుతూ జార్జ్‌రెడ్డి, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, కోలా శంకర్, చేరాలు, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, స్నేహలత లాంటి వాళ్ళను మతోన్మాదకులు హత్యలు చేశారని అన్నారు.సమాజ మార్పుకోసం వారు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడి అమరత్వం పొందారని తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగేశ్వరరావు, డోయినపల్లి రాము మాట్లాడుతూవిఎస్‌టీ నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు విద్యార్థి ప్రదర్శన నిర్వహించి, అక్కడ బహరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మానస, తరుణ్, అఖిల్, బసవయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాల అభ్యర్థుల కొరకు క్రీడా ప్రాంగణంలో వసతులు

కామేపల్లి: కామేపల్లి క్రీడా ప్రాంగణంలో సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో లాంగ్ జంప్ కోసం అవసరమైన వసతులను మంగళవారం ఏర్పాటు చేశారు.పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు లాంగ్ జంప్‌కోసం ఇసుకను ఏర్పాటు చేశారు.అభ్యర్దులు క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకోవాలని, ఏర్పాటు చేసిన వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ నెల 8వ,తేదీ నుండి జరగనున్న పోలీస్ దేహధారుడ్య పరీక్షలలో విజయం సాధించాలని సర్పంచ్, కార్యదర్శులు కాంక్షించారు. తగిన వసతులు కల్పించినందుకు అభ్యర్దులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పామాయిల్ తోటలను సందర్శించిన సిద్ధిపేట రైతులు మాజీ మంత్రి తుమ్మల సూచనలు



*దమ్మపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

మండలంలోని పామాయిల్ తోటలను సిద్ధిపేట జిల్లా రైతులు మంగళవారం సందర్శించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ విస్తరణకు చర్యలు చేపట్టిన నేపథ్యంలో జిల్లాల వారీగా రైతులు పామాయిల్ తోటలను పరిశీలించి పంట సాగు విధానంపై అవగాహన ఏర్పరచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సిద్ధిపేటకు చెందిన రైతులు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలోని పామాయిల్ తోటలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తుమ్మల రైతులకు పామాయిల్ సాగు విదానం, ప్రభుత్వం అందిస్తున్న సహకారాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించి సూచనలు చేశారు. అదే విధంగా అంతర్‌పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, సిద్ధిపేట రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం సమస్యను పరిష్కరించాలి

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కోరడం జరిగింది. రామన్నగూడెం గ్రామ పంచాయతీలో గల సమస్యలపై కూడా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అదికారులను పిలిచి రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల వద్దన గల ఆధారాలను, రామన్నగూడెం గ్రామ పంచాయతీ గిరిజల దగ్గర గల ఆధారాలను చూసి మా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను వారు కోరారు.

## రుక్కితండా నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పరిశీలన

*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం రుక్కితండా నర్సరీలో మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు గాను నిర్వహిస్తున్న బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ఎంపీడీవో పీవీఎస్‌ఎన్ గుప్తా, ఎంపీవో జీవిఎస్ మంగళవారం పరిశీలించారు.ఈజీఎస్, పంచాయితీ సిబ్బందికి ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు.పనులను మరింత వేగవంతంగా నిర్వహించాలని కోరారు.త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ లాకావత్ భీమా, పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ బావ్‌సింగ్, పంచాయితీ సిబ్బంది మేకల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాన్ని అశ్వారావుపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవల గురించి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు చేసిన సేవల గురించి గుర్తు చేసుకున్నారు. ఆదిపత్య ధోరణులకు, వివక్షకు తావివ్వకుండా సమస్త మానవులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో పరస్పర గౌరవంతో పరోపకారం ఫరిడవిల్లేలా కలిసి మెలిసి జీవించాలనే వసుధైక కుటుంబ దృక్పదాన్ని రాజ్యాంగం ద్వారా పౌర సమాజానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తెరాస నాయకులు సత్యవరపు సంపూర్ణ, అట్టం రమ్య, రాములు, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోరంపూడి సేవలు మరువలేనివి



*దమ్మపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

కామ్రేడ్, అమరజీవి మోరంపూడి బాబూరావు సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు, దొడ్డా లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. మండల పరిధిలోని మొద్దులగూడెంలో మోరంపూడి బాబూరావు 22వ వర్ధంతి సభ నిర్వహించగా ముందుగా మోరంపూడి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు, రైతులు, కార్మికుల కోసం వారి హక్కుల సాధన కోసం మోరంపూడి మిలిటెంట్ పోరాటాలు చేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. మోరంపూడి ఆశయాలను సాధిస్తామని అనానన‌రు. ఈ కార్యక్రమంలో యండ్రాతి అప్పారావు, నిర్మల్ కుమార్, మోరంపూడి శ్రీనివాసరావు, శివశంకర్, బ్రహ్మయ్య, రవి, ఎస్‌కె నబీ, భిక్షం, రామమూర్తి, బాబూరావు, వెంకటేశ్వరావు,గోపాలరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

# నిధులు విడుదల కాకపోతే ఆత్మహత్యలే శరణ్యం

## -వాడీ వేడిగా మండల పరిషత్ సమావేశం -పూర్తి స్థాయి నివేదికలతో హాజరుకావాలి : ఎంఎల్‌సి

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 6*

గ్రామ పంచాయతీలకు విడుదల కావాల్సిన నిధులు రాకపోతే సర్పంచ్‌లకు ఆత్మహత్యలే శరణ్యమని సర్పంచ్‌లు తమ ఆవేదనను మండల పరిషత్ సమావేశంలో వ్యక్తం చేసారు ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎల్‌సి, తెరాస జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖకు సంబందించి మండల వ్యవసాయాదికారి ఉమామహేశ్వరరెడ్డి నివేదికను సమర్పించారు. కాగా ఎంఎల్‌సి జోక్యం చేసుకుని పూర్తిస్తాయి నివేదిక 8సంవత్సరాలుగా రైతులకు అందజేసిన సంక్షేమ వివరాలు ప్రజాప్రతినిధులకు అధికారులకు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను ఆయా శాఖలు ముందస్తు సమాచారాన్ని ప్రజాప్రతినిదులకు అందజేస్తే వారు ఆయా శాఖలపై తమ అభిప్రాయాలను అందజేస్తారన్నారు. 2022-23 సంవత్సరానికి సంబందించి 11833 మంది రైతులకు రూ. 16 కోట్ల 18లక్షలు రైతుల ఖాతాలో జమచేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎవో తెలిపారు. అదేవిధంగా ధరణి పోర్టల్‌లో నూతనంగా రైతులు భూమిని రిజిస్టర్ చేయించుకున్న వారికి కూడా రైతుబంధు అందజేయడం జరుగుతుందన్నారు గడచిన 3నెలల కాలంలో 7గురు రైతులు చనిపోగా వారి ఖాతాల్లో రూ. 5లక్షల చొప్పున రూ. 35 లక్షలు జమచేయడం జరిగిందన్నారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులకు వచ్చే ఏడాది జూలైలో రైతుబీమా చేస్తారన్నారు. కాగా విద్యాశాఖకు సంబందించి మండల విద్యాశాఖాధికారి జయరాజు నివేదిక సమర్పిస్తున్న క్రమంలో



తొడిదల గూడెం సర్పంచ భూక్యా కుమార్ జోక్యం చేసుకుని పంతులునాయక్ తండా పాఠశాలలో హెచ్‌ఎం డిప్యూటేషన్‌పై వెళ్లగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఎంఇవో దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్‌సి జోక్యం చేసుకుని విద్యార్థులకు తక్షణమే ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంఇవోను ఆదేశించారు. మిషన్ బగీరథకు సంబందించి సంబందిత ఎఇ నివేదిక సమర్పిస్తుండగా యర్రబోడు సర్పంచ్ సత్యనారాయణ, ఎంపిటిసి శివరాత్రి పార్వతి జోక్యం చేసుకుని మిషన్‌భగీరథ నీరు ఎర్రబోడు, కోయగుంపుకు రావటం లేదని చెప్పారు. కాగా దీనికి సంబందించి ఎంఎల్‌సి జోక్యం చేసుకుని ప్రభుత్వం అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేస్తుందని ఈ విషయమై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిడిపివో దయామణి అంగన్వాడీ కేంద్రాల పనితీరును నివేదికలో సమర్పించారు. మండలంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల పూర్తిస్థాయి నివేదికను అందజేసారు. ఈజిఎస్‌కు సంబందించి ఎంపివో నివేదిక సమర్పిస్తుండగా మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ జోక్యం చేసుకుని అధికారులు ప్రకృతి వనాలు ఇతర పనులు చేయాలని ఆదేశించటంతో అప్పులుచేసి పనులు పూర్తిచేసామన్నారు పంచాయతీలో ఇప్పటికే వివిధ పనులకు రూ. 20లక్షలకు పైగా పెట్టుబడులు పెట్టామని గత కొన్ని నెలలుగా నిధులు రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్తితులు ఏర్పడిందని ఆవేదన



వ్యక్తం చేసారు. పంచాయతీలో 24వేల మొక్కలకు పైగా నాటామని చెప్పారు. ఎంపివో మాట్లాడుతూ వాస్తవానికి పంచాయతీలో పనులకు పెట్టుబడులు పెట్టిన మాట నిజమేనని, నిబంధనలకు అనుగుణంగానే చెల్లింపులు జరుగుతాయన్నారు. ఎంపిడివో చంద్రశేఖర్ జోక్యం చేసుకుని త్వరితగతిన పైకం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కారేపల్లిలో గల మద్యం షాపునుండి తొడిదలగూడెం పంచాయతీకి సంబందించి పలువురు మద్యం తీసుకెళుతుండగా ఇల్లందుకు చెందిన ఎక్సైజ్ శాఖ అధికారులు వాహనాలను పట్టుకుని మందును సీజ చేసారని ఎంపిటిసి ఉమాశంకర్ సర్పంచ్ కుమార్‌లు అడిగ్గా ఎంఎల్‌సి జోక్యం చేసుకుని ఎక్సైజ్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఆదర్శ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాలకు సంబందింఇచ సమీక్షా సమావేశంలో చర్చకు రాగా ఎంపిడివో జోక్యం చేసుకుని అధికారులు నిబందనల మేరకు తాము గ్రామాలకు సంబందించి వివరాలను పంపామని చెప్పగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ఈ విషయంలో అధికారుల ప్రమేయం ఏం ఉండదని నామ్స్ ప్రకారమే ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఎంఆర్ఓ లక్ష్మి, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గ నేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కేంద్రం రూ 60వేల కోట్ల బకాయితోనే సమస్యలు

## -ఎంఎల్‌సి తాతా మధుసూధన్

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 6*

అదికారులు. ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేస్తేనే అబివృద్ధి సాధ్యపడుతుందని ఎంఎల్‌సి తాతా మధుసూదన్ అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాధ్యపడిందని అన్నారు అనేక రంగాల్లో ముందంజలో ఉంటూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆరేడు నెలలుగా పంచాయతీలకు బిల్లులు చెల్లింపులలో ఆలస్యం అవుతున్న మాట నిజమేనని తెలుపుతూ కేంద్రం రూ. 60వేల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాల్సి



ఉందన్నారు. దానివల్లనే చెల్లింపుల్లో జాప్యం జరుగుతుందన్నారు. అధికారులు సమాజానికి ఉపయోగపడేలా సర్వీసు ఇవ్వడంతోపాటు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజాప్రతినిదులు తమ సమస్యలపై అధికారుల వద్దకు వస్తే సంయమనంతో వ్యవహరించి వాటి పరిష్కారాలను సూచించాలన్నారు. అదేవిదంగా ప్రజా ప్రతినిధులు ప్రజల మన్ననలను పొందించే ఎంత కాలమైనా ప్రజా సేవలో నిమగ్నం కావచ్చన్నారు. తెలంగాణ ప్రబుత్వం 233 పథకాలను అమలుచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సాధించిన అభివృద్ధి వల్లే నేడు కేంద్రం ప్రకటించిన స్వచ్చత అవార్డులలో 18 తెలంగాణకు రావడం సర్పంచ్‌లు, అధికారుల కృషి ఫలితమేనన్నారు. మండలంలో గిరిజనులే అధికంగా ఉండటం వలన వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి వాంకుడోతు జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*వైరా,డిశెంబర్06,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు 10వ వార్డులో కౌన్సిలర్ కర్నాటి నందిని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతనే కాకుండా బడుగు, బలహీన వర్గాల, మహిళల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన రిజర్వేషన్ వలనే వచ్చిందని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు సాధించడం కోసం తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు



కర్నాటి హనుమంతరావు, బొడ్డు కృష్ణయ్య, పూర్ణకంటి లక్ష్మయ్య, పూర్ణకంటి వెంకట్రావులు, గొడ్ల రామారావుఉ, మెరుగు కృష్ణ, ఇస్నేపల్లి రవి, బొల్లెపోగు కృష్ణార్జునరావు, తుడుం రమేష్,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

**తాటిపూడిలో...**

వైరా మండలం తాటిపూడి ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల నందు రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ 64వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పావని, ఉపాధ్యాయులు పి.రామచంద్రయ్య, పెనుగొండ ఉపేంద్రరావు, భీంసేన యూత్ వినోద్, కిరణ్, లక్ష్మయ్య, పుల్లారావు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 6*

సింగరేణి మండలంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం, అధ్యాపకసిబ్బంది ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పేరుపల్లిలో మండల తెరాస నాయకురాలు పప్పుల నిర్మల, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో అంబేద క్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పప్పుల బాలస్వామి, రామనాథం,ప్రవీణ్, శ్రీను, బైరుమల్ల రాజు, దనసరి శ్రీను, అలెం లింగరాజు, ఎస్‌కె పెంటు,షేక్ బాసిత్ పాల్గొన్నారు. గుంపెళ్లగూడెంలో మండల యూత్ అద్యక్షులు యర్రబల్లి రఘు,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తిప్పారపునాగేంద్రబాబు,తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు వీరన్నల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపి,సురేష్, పవన్,రవీందర్, జగన్, ముత్తయ్య, స్వామి,యుగేందర్,సంజీవులు,వంశీ పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్‌సి

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 6*

బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కారేపల్లి అంబేద క్కర్ సెంటర్‌వద్ద గల విగ్రహానికి ఎంఎల్‌సి తాతా మధుసూధన్,తెరాస నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు,జడ్పిటిసి వాంకుడోతు జగన్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ఎంపిటిసిలు ఉమాశంకర్, మూడు జ్యోతిమోహన్, శివరాత్రి పార్వతి, ఇ మ్మడి రమాదేవి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు బూక్యా రంగారావు, ఆదెర్ల స్రవంతి,అజ్మీర నాగేశ్వరరావు, అజ్మీర అరుణ, ఈసం అరుణ, కురసం సత్యనారాయణ, జాల సాంబ, రాంకిషోర్‌నాయక్, బానోతు కోటి,ముత్యాల సత్యనారాయణ, దారావత్ మంగీలాల్ పాల్గొన్నారు.

## ఘనంగా నిహారిక జన్మదిన వేడుకలు



*వైరా,డిశెంబర్06,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతుల కుమార్తె మాదినేని నిహారిక, డాక్టర్ పెంట్యాలభాస్కర్‌రావు కుమార్తె లావణ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు కుట్టుమిషన్, దివ్యాంగునికి ట్రైసైకిల్ అందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు వందకు పైగా ట్రైసైకిల్స్ 90కు పైగా కుట్టుమిషన్‌లు నిరుపేదలకు అందించామని తెలిపారు. జీవనోపాధికి ఆధారం లేని వారికి మాత్రమే కుట్టుమిషన్ అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సభ్యులు అందరూ కేక్ కటింగ్ చేసి పెంట్యాల లావణ్య మాదినేని నిహారికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేస్, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, సభ్యులు మరికంటి గోపాల్, వై.బుచ్చిరామారావు, కట్టా శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వియం. బంజర్ కొత్తగూడెం రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ ఎస్. శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చలమాల విఠల్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కొలికిపోగు వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు కొలికిపోగు కృష్ణ, వంగా నిరంజన్ గౌడ్, గంధం దుర్గయ్య, గొల్లమందల కృష్ణ, బెంజి, జాఫర్‌వల్లి, ప్రసాద్, బెజవాడ సాయి శేషు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



*కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాంబాబు 2022-23 సంవత్సరంలో దివ్యాంగులకు ఉపాధి హామి పథకంలో భాగంగా అత్యధిక పని దినములు కల్పించినందుకు వారి పట్ల మానవతా దృక్పథం చూపించినందుకు గాను, గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిపాలనా విభాగాలలో ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తున్నందుకు గాను డిఆర్‌డిఏ వారు సేవలను గుర్తించి ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్, ఉత్తమ సేవకునిగా ప్రశంసాపత్రమును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ వేము రత్తమ్మ, ఎంపిటిసి చిట్టిబాబుతో పాటు గ్రామస్థులు తదితరులు ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబును ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.

## నాణ్యతతో కూడిన బొగ్గును వినియోగదారులకందించండి - సింగరేణి జీఎం జక్కం రమేష్



*సత్తుపల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

నాణ్యతతో కూడిన బొగ్గును ఓసీల నుండి వెలికి తీసి వినియోగదారులకు సరఫరా చేయాలని కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అధికారులను కోరారు. కిష్టారం జేవీఆర్ ఓసి లను మంగళవారం ఆయన సందర్శించి అనంతరం పీఓ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కిష్టారం ఓసిలో ప్రస్తుతం రోజుకి 7 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని, దీన్ని రోజుకి 10 వేల టన్నులు వచ్చేటట్లుగా అలాగే జేవీఆర్ ఓసిలో రోజుకి 35 వేల టన్నులు వచ్చేటట్లుగా అధికారులు ఉత్పత్తిని పెంచి, రక్షణతో కూడిన ఉత్పత్తి తగు విధంగా రవాణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జేవీఆర్ కిష్టారం ఓసీల ప్రాజెక్టు అధికారులు వెంకటాచారి, నరసింహారావు, మేనేజర్ ఎం. వెంకటేశ్వర్లు, పిఇ. రమణరావు, బొగ్గు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



*తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 6*

తల్లాడ సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటి సమావేశం నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటి సబ్యులు మాదినేని రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 29న నుండి 31వరకు ఖమ్మం నగరంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరవుతున్నారని చెప్పారు 29న ఖమ్మం నగరంలో ఎస్ఆర్ బిజి ఎన్ ఆర్ గ్రౌండ్స్‌లో గొప్ప బహిరంగ సబ జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలు పర్యవసానాలు కేరళలో జరుగుతున్న ప్రత్యామ్నాయ విధానాలను కేరళ ముఖ్యమంత్రి వివరించనున్నారు. మండలంలోని వ్యవసాయా కూలీలు అందర్నీ బహిరంగ సభకు హాజరు పరచాలన్నారు ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు తాతా భాస కర్‌రావు, మండల కార్యదర్శి అయినాల రామలిగేశ్వరరావు, సేలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహనరావు, గుంటుపల్లి వెంకటయ్య, షేక్ మస్తాన్, సేలం పకీరమ్మ, పులి కృష్ణయ్య, రాజబోయిన సైదులు, షేక్ నన్నే సాహెబ , సత్తెనపల్లి నరేష్, ఆదూరి జీవరత్నం పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎన్‌జివో శ్రీనివాస్‌కు ఘన సన్మానం




*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 6*

అన్నారుగూడెం నివాసి మా రత్నమ్మ స్వచ్ఛంధ సేవా సొసైటీ నిర్వాహకులు ఇశ్నపల్లి శ్రీనివాస్ సమాజానికి చేస్తున్న సేవలు గుర్తించి హైదరాబాద్‌లో సన్మానించారు. శ్రీనివాస్ నిరుపేద ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ చేయతనిస్తూ ఆంధ్రా తెలంగాణల్లో సుపరిచితులుగా పేరుతెచ్చుకున్నారని క్వాలిటీ ప్రమోషన్ కంట్రోల బోరు డ మాజీ సబ్యులు , బిఎస్ఎస్ఎం జాతీయ కార్యదర్శి శ్రీనివాస్ సేవలు గుర్తించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా తెలంగాణా రథ సారధులు హమ్ ఆద్మీపార్టీ నాయకులు, బిఎస్ఎస్ఎం సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి శ్యామ్, ఎల్ మహ్మద్ పాయజ్ భాయ్, మహ్మద్ పాషా, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యాలయ బేరర్ మహ్మద్ ఇస్లామ్ భాయ్, సుదీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు రైతువేదికలో రైతులకు శిక్షణా కార్యక్రమం



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 6*

మండల పరిధిలోని బిల్లుపాడు రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేసారు. దీనిలో భాగంగా ఎఇవో నాగుల్‌మీరా మాట్లాడుతూ నేల ఆరోగ్య ఆవశ్యకతను తెలియజేస్తూ నేల ఆరోగ్యాన్ని అధిక రసాయన ఎరువులు వినియోగించి పాడు చేయకుండా నేలలో సేంద్రియ పదార్దాన్ని కాపాడుకోవాలన్నారు. రసాయన శాతాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులంతా మొగ్గు చూపి నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా మట్టి పరీక్ష కోసం పొలంలో నమూనా తీసే విదానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా చూపారు ఈ కార్యక్రమంలో రైతులు జక్కంపూడి నాగేశ్వరరావు, రాయల వసంత రావు, ఇనపనూరి బాబు, గౌరీశంకర్ పాల్గొన్నారు.




## గౌరయ్య హోటల్లో టీ తాగిన ఎమ్మెల్యే



*కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ద్విచక్ర వాహనంపై వెళుతూ కల్లూరులోని ప్రముఖ టిఫిన్ సెంటర్ అయిన గౌరయ్య హోటల్ వద్ద ఆగి టీ త్రాగుతూ అక్కడ ఉన్న వారిని పలకరిస్తూ కొద్ది సేపు సరదా సంభాషణలు చేసి, అక్కడ ఉన్న వారందరినీ ఆహ్లాదపరిచారు. హోటల్ యజమాని కొత్త శ్రీనివాస్ గుప్తాతో కాసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యే సండ్రతో పాటు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



*కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

కల్లూరులో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్లోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో, పూలజల్లులతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజం కోసం చేసిన సేవలను, త్యాగనిరతిని కొనియాడారు. వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధి విధానాలు దేశం యావత్తుకు నేటికీ ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు, దళిత ఐక్య వేదిక నాయకులు, బీఎస్పీ జిల్లా నాయకులు రిటైర్డ్ ఆర్సీఓ మేకతొట్టి పుల్లయ్య, టీఆర్ఎస్ మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, వైఎన్. పురం సర్పంచ్ రావి సూర్యనారాయణ, టీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, నాయకులు బొక్కా వెంకటేశ్వర్లు, బైర్ల కాంతారావు, పరిగడుపు రాము, మాజీ ఎంపిపి జొన్నలగడ్డ గోపాలస్వామి, రిటైర్డ్ పిఆర్. ఉద్యోగి ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఎండి. అయూబ్, కాంగ్రెస్ నాయకులు తేళ్ళూరి కృష్ణ, శీలం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో సీఆర్పీ తీవ్రంగా గాయపడిన సంఘటన కొత్త లింగాల క్రాస్ రోడ్డు పెట్రోల్ బంకు సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. క్లస్టర్‌లో సీఆర్పీగా పనిచేస్తున్న పింజరమడుగు తండాకు చెందిన గుగులోతు మోహన్ పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకుని బంకు నుంచి బయటకు వస్తుండగా ఇల్లందు నుంచి ఖమ్మం వెలుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన మోహన్‌కు 108 ఈఎంటీ బి.లింగమూర్తి, పైలెట్ పి.సుధాకర్‌రావులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.కాగా సంఘటన స్థలన్ని పోలీసులు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుని కేసును విచారిస్తున్నారు.

# ప్రభుత్వ వైఫల్యాల వల్లనే మహిళల పై దాడులు: సరళ ధ్వజం



**నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మహిళలు, బాలికల పై జరుగుతున్న హింస, దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ, ఐద్వా మండల కమిటీల ఆధ్వర్యంలో మహిళలు, బాలికల పై హింస, దాడులు అనే అంశం పై సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌లో బుగ్గవీటి సరళ మాట్లాడుతూ నవంబర్ 24వ తేదీ మహిళల పై జరుగుతున్న హింస నిర్మూలన దినోత్సవం నుంచి డిసెంబర్ 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవం వరకు ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బాలికలు, బాలురలలో అవగాహన కల్పించేందుకు సెమినార్‌లు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రపంచంలో ప్రతి 11 నిమిషాలకు ఒక మహిళ లేదా బాలిక పై ఏదో ఒక చోట హింస లేదా దాడులు జరుగుతున్నాయని ఆమె చెప్పారు. ఇందుకు మహిళలను పురుషులు చిన్నచూపుగా చూడటమే కారణమని ఆమె చెప్పారు. సోసల్ మీడియా ద్వారా అశ్లీల చిత్రాలు, సాహిత్యం విరివిగా అందుబాలు లోకి రావడం వలననే యువత పై చెడుప్రభావం పడుతునా న్నయని ఆమె చెప్పారు. సినిమాలలో అశ్లీల దృశ్యాలను సెన్సార్ చేయాలని, మద్యం దుకాణాల సంఖ్య తగ్గించాలని, ప్రజలు అందరూ కలిసి మెలిసి జీవించే విధంగా ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, మండల ఐద్వా కార్యదర్శి బెల్లం లక్ష్మీ, నాయకులు ప్రభావతి, వెంకట్రావమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

## ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కల్పించిన అంబేద్కర్



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాతగా అంటరానితనం నిర్మూలనకై దేశ వ్యాప్తంగా మహోద్యమాన్నే చేపట్టి అణగారిన వర్గాల ప్రజలకు విద్య, సాంఘీక, రాజకీయ చైతన్యాన్ని రగిలించిన మహోన్నత వ్యకినత డా॥ బిఆర్ అంబేద్కర్ అని డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్ కృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో పోలేపొంగు వెంకట్వేర్లు అధ్యక్షతన మంగళవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ మహనీయుడని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ఉన్నత విద్యనభ్యసించి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. తొలుత అంబేద్కర్ విగ్రహనికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొడ మంగీలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఎమ్మార్పాఎస్, బీఎస్పీ నాయకులు, మేడిదపల్లి గ్రామ పంచాయితీలో సర్పంచ్ బండ్ల విజయ, సురేష్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాదాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మోర ఉపేందర్‌రెడ్డి, వీరభద్రం,కొమ్ము పూలే, చింతిరాల నాగభూషణం, పోలేపొంగు రాంగోపాల్, ఆలేటి రాములు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండలంలోని ఇంకా ప్రారంభం కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంబించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ నాయకుడు సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు దుమ్ముగూడెం తహసిల్దార్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మండలంలో పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం అభినందించదగ్గ విషయమని, ఆ మార్కెట్ యార్డ్‌ను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. అలాగే మండలంలో ప్రధాన పంట అయిన వరి పంట చేతికి అందుతున్న సమయంలో అనేక కేంద్రాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

నర్సాపురం గ్రామంలో ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం పట్ల ఆ గ్రామానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నర్సాపురం కేంద్రంగా సుమారు 10 గ్రామపంచాయతీల రైతులకు నర్సాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేదని ఇంతవరకు అధికారులు కొనుగోలు కేంద్రం ప్రారంభించక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే నర్సాపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు రావులపల్లి పృద్వీ, సున్నం నర్సింహాచారి, అమరవాది కృష్ణమాచార్యులు, సూదిరెడ్డి అదినారాయణరెడ్డి, నర్సింహారావు, మట్టా వెంకటేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప ఇరుముడ్లు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 41 రోజులు అయ్యప్పలు దీక్ష చేసి సుమారు 40 మంది అయ్యప్పలు భక్తి శ్రద్ధలతో ఇరుముడిని కట్టుకుని శబరిమల బయలుదేరిన సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి నామంతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి శ్రీను, సత్యనారాయణ, నాగేశ్వరరావు,పవన్, నరేంద్ర, నారాయణస్వామి, భాస్కర్, తదితర స్వాములు పాల్గొన్నారు.

## బీపీయం మంగతాయారు సేవలు అభినందనీయం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా పనిచేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తున్న పిట్ట మంగతాయారు పోస్టల్ శాఖకు చేసిన సేవలు అభినందనీయమని దుమ్ముగూడెం ఎస్‌పీఎం జానకిరాములు అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం సబ్‌పోస్టాఫీసు నందు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పిట్ట మంగతాయారు, పిట్ట పూర్ణచంద్రరావు దంపతులు పోస్టల్ శాఖ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎస్‌పీఎం జానకిరాములు మాట్లాడుతూ .. పోస్టల్ శాఖలో 20 సంవత్సరాలుగా సేవలు అందించి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అనేక సేవలను మంగతాయారు అందించారని, పోస్టల్ శాఖలో ప్రతి ఒక్కరు ఆమెల కష్టపడి పోస్టల్ శాఖకు పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ సిబ్బంది ఆనంద్‌గోపాల్, దుర్గా ప్రసాద్, కోటిరెడ్డి, సాగర్, వీర్రాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** శ్రీరామ భక్త హనుమాన్ ఆలయంలో మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు సత్యవ్రతశర్మ ఆధ్వర్యంలో హనుమాన్‌కి ప్రత్యేకంగా పంచముఖ రుద్రాక్ష మాలతో అలంకరణ చేశారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. మహిళలు, భక్తులు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందించారు.




## అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పని చేయాలి



**నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపునిచ్చారు. భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిఎస్సార్ సెంటర్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్, మండల టిఆర్ఎస్ నాయకులు అనగాని నర్సిహరావు, సూరేపల్లి వేణునాధం, కుక్కల సామేలు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కాసాని నాగేశ్వరరావు, మాదాసు ఆదాం, వడ్లమూడి సంపత్, పగిడికత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 11న టీజేఎఫ్ డివిజన్ మహాసభ



**తిరుమలాయపాలెం,డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఈ నెల 11న కూసుమంచి మండలం శ్రీ యోగానంద కళ్యాణ మండపం సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనుక టీయుడబ్ల్యుజె, టీజేఎఫ్ జర్నలిస్టుల పాలేరు డివిజన్ మహాసభకు జయప్రదం చేయాలని కమిటీ బాధ్యులు కరుణ, పసలాది సత్యనారాయణలు మంగళవారం కోరారు. తిరుమలయపాలెం, కొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి 4మండలాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు సంఘాలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఎఫ్ ఎంతగానో కృషి చేసిందని కరోనా మహమ్మారి సమయంలోఎంతో మంది జర్నలిస్టులను కాపాడడంతో పాటు మృతి చెందినవారికి నేరుగా తమ ఖాతల్లో నగదు జమ చేయించిన చరిత్ర టీజేఎఫ్ ఉందన్నారు. ప్రతి జర్నలిస్టుకి హెల్త్ కార్డు అక్రిడేషన్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దళిత బంధు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద భీమా పెన్షన్ మొదలగు సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి వారికి అదే విధంగా కృషి చేస్తుందని, దీనికి అనుగుణంగా జర్నలిస్టులంతా టీజేఎస్ కమిటీలో చేరాలని వారు కోరారు. డివిజన్ మహాసభలు నిర్వహించిన అనంతరం మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గ జర్నలిస్టులంతా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. .

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**ముదిగొండ,డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని వనం వరి కృష్ణాపురం గ్రామానికి చెందిన బతిన్తని పుల్లయ్య అనే రైతు ఇటీవల మృతి చెందడంతో ఇతనకు ముదిగొండ సహకార సంఘంలో గ్రూఫ్ ఇన్సూరెన్స్ ఉన్నందున రూ. 50వేలు చెక్కును మృతుని భార్య పద్మకు సొసైటీ చైర్మన్ తుఫాకుల యలగొండ స్వామి మంగళవారం అందజేశారు. సహకార సంఘం పరిధిలో గ్రూప్ సభ్యులుగా ఉండడం వలన సభ్యులకు అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు సహకార సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటరత్నం, పాల్గొన్నారు.

# రామయ్య భూములను కాపాడలేకపోతున్న రాష్ట్ర ప్రభుత్వం

## -భద్రాద్రి అభివృద్ధి కేటాయిస్తానన్న రూ.100కోట్ల హామీని కేసీఆర్ నిలబెట్టుకోవాలి

## -స్వామి శ్రీనివాసానంద సర్వసతి



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని స్వామి శ్రీనివాసానంద సర్వసతి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా స్వామి శ్రీనివాసానంద సర్వసతి స్వామీజీ అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సుదర్శన రెసిడెన్సీ నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసానంద సర్వసతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచల దివ్య క్షేత్రానికి ఇస్తానన్న రూ.100 కోట్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, నేనే అసలైన హిందువునని చెప్పుకొనే కేసీఆర్ యాదాద్రిని అభివృద్ధి పరిచారు కానీ భద్రాచలం అభివృద్ధి చేయకపోగా శ్రీరామునికే అన్యాయం చేశారని, భద్రాచలం దివ్య క్షేత్రానికి ఉన్న 90 ఎకరాలకుపైగా ఉన్న భూములను కాపాడలేకపోతుందని, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి చెందిన భూములు చైన్నైలో ఉన్న కేరళలో ఉన్నా అక్కడ ఎండోమెంట్ డిపారెట్మెంట్ ప్రభుత్వం కాపాడుకోగలుగతుందని, కానీ భద్రాద్రి క్షేత్రానికి ఉన్న భూములను తెలంగాణ కాపాడులేకపోతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పక్కన ఉన్న జగన్ ప్రభుత్వంతో మాట్లాడి శ్రీరాముని భూములను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, కురిచేట్టి రామచంద్రమూర్తి, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ, ఉపాధ్యక్షులు సూరత్, సుదర్శన్, గడ్డం శ్రీహరి, రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కోటేశ్వరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండలం అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రుముచ్చు జయరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు అన్నం హరీష్, జిల్లా నాయకులు ములిసేట్టి నిఖిల్, వనమా వెంకన్న, ఏబీవీపీ నాయకులు అన్నం లక్ష్మణ్‌సాయి, సాయికిరణ్, ఒగిరాల సాయి, శ్రీనివాసు, నిఖిల్, రమేష్ పాల్గొన్నారు.

# ఈ నెలఖారులో ఎన్‌టీఎఫ్ రాష్ట్రంలో పర్యటన

**ఖమ్మం ప్రభాతవార్త:**

ఈ నెలఖారులో నేషనన్ ట్రైబల్‌ఫెడరేషన్ వారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివాసీల రక్షణ చట్టాలు, ఆదివాసీల జీవన విధానం, ఆదివాసీ అటవీ సంరక్షణచట్టాలు, రాజ్యాంగ పరిధిలో ఆదివాసీలకు ఉన్న హక్కులు వాటి అమలులో భాగంగా నీరుగార్చుతున్న సందర్భంగా చట్టాలు సమగ్ర అమలుకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఈ పర్యటన చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల మీద జరుగుతున్న దాడులు మొదలైన విషయాలపై ఆదివాసీలకు కావలిసిన రక్షణ చర్యలు గురించి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి అనేక సూచనలు చేయడానికి జిల్లాలో ఆదివాసీ ప్రాంతంలో ఎన్‌టీఎఫ్ బృందం పర్యటించనున్నదని తెలిపారు. ఈ పర్యటన అనంతరం ఆదివాసీల నుంచి తెలుసుకున్న సమస్యలను, విషయాలను రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.



# నైపుణ్యంతోనే నిలదొక్కుకుంటాం...!

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

నైపుణ్యంతోనే పోటీ ప్రపంచంలో నిలద్రొక్కుకుంటామని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో ఆటో క్యాడ్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ముగ్గురు ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులకు కలెక్టర్ ల్యాప్‌టాప్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటీఐలో 9సెప్టెంబర్ 2022 నుండి 3నెలల పాటు డ్రాఫ్టుమెన్ సివిల్ విద్యార్థులకు నైపుణ్యం మెరుగుపర్చుటకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి శిక్షణలో తరగతి శిక్షణతో పాటు క్షేత్ర శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఇట్టి శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు ఉరిమల్ల నాగరాజు, కందుల సంపత్, శీలం ఇందులకు మిత్ర, సామినేని ఫౌండేషన్‌ల సహకారంతో ల్యాప్‌టాప్‌లను కలెక్టర్ అందజేశరు. ఆసక్తితో కష్టపడి నేర్చుకొని, శిక్షణను సద్వినియోగం చేసుకున్నారన్నారని కలెక్టర్ అన్నారు. శిక్షణ ప్రారంబోత్సవానికి వెళ్ళిన సందర్భంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ల్యాప్‌టాప్ ఇసానతనని తెలిపిన మేరకు మిత్ర సామినేని ఫౌండేషన్‌ల సహకారతో ల్యాప్‌టాప్‌లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ... 10వ తరగతి బ్యాక్‌గ్రౌండ్‌తో ఉన్న మెము శిక్షణతో ఎంతో మెరుగుపడినట్లు, స్వంతంగా ప్లాన్‌లు తయారు, సర్వే చేసే స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. తమ కాళ్ళపై తాము నిలబడగలమని విద్యార్థులు ధీమా వ్యక్తం చేసి శిక్షణ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఐటీఐ ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాసరావు, సుడా టీపీవో ఇటికాల భాస్కర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అఫ్జల్ హుస్సెన్, మిత్ర ఫౌండేషన్ నుండి కె ప్రవీణ్, సామినేని ఫౌండేషన్ నుండి సామినేని రవి, ఐటీఐ బోధకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

**కొత్తగూడెం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**

ఈవీఎం ఎన్నికల గోదాం వద్ద పటిష్ట పర్యవేక్షణ, నిఘా ఉంచాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం ఆయన వీవీ ప్యాట్, ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు. తనిఖీలో గోదాంకు తాళం వేసి సీలును పరిశీలించారు. సీసీ కెమేరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గోదాం తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, ఎన్నికల పర్యవేక్షకులు ఎంఎ రాజు, నవీన్, సందవ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# లాంగ్‌జంప్‌లో కృతికకు బంగారు పతకం

**కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**

హైదరాబాద్ గచ్చిబౌలిలో ఈ నెల 5,6 తేదీల్లో జరుగుతున్న 8వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు చెందిన చల్లమల కృతిక 10 సంవత్సరాల విభాగంలో లాంగ్‌జంప్‌లో బంగారు పతకం సాధించింది. ఈ క్రీడాకారిణిని రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కోచ్ మల్లికార్జున్‌రావు, సుష్మాభాయ్, మాన్వితలు అభినందించారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555